# దరూద్ షరీఫ్ శుభాలు



صلى الله عليه وسلم

ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ

teluguislam.net

تفہیم السنۃ ۶

درود شریف کے مسائل

# దరూద్ షరీఫ్ శుభాలు

సంకలనం

**ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ**

అనువాదం

**బద్రుల్ ఇస్లాం**

ప్రకాశకులు

**హదీస్ పబ్లికేషన్స్**

హైదరాబాద్, ఎ.పి. ఇండియా.

# Darud Sharif Subhalu
# Darud Sharif ke Masail (Telugu)

Written by : **Muhammed Iqbal Kailani**

Translated by : **Hafiz Badrul Islam**

Edited by : **Hafi Md. Abdul Rawoof Umari**

All Rights Reserved with Publishers

Second Edition : May, 2007

Copies : 3000

Price : Rs.50

Published by

**HADITH PUBLICATIONS**
S. Abdul Wahid H. No. 8-4-549/314
Netaji Nagar, Erragadda, Hyderabad-18.
Ph : 23700081, 9908083615

## COPIES CAN BE HAD FROM

**MD. ABDUL MASTAN**
H.No. 19-428/30, Z.P. Colony,
Chilakalpudi,
Machilipatnam
Krishna Dist. 521002
Phone : 250 027

**NIZAM MOHIUDDIN**
H. No. 51-98A, Plot No. 17,
S.B.I. Colony, Near Water Works,
Kurnool - 518003
Phone : 251525,
99899642435

**HUSSAMI BOOK DEPOT**
Machili Kaman, Hyderabad.

**MUNEER AHMED UMARI**
Masjide Ahle Hadees,
Farooq Nagar, Vijayawada-7.
Cell : 9848095304

**AL-ATHER ISLAMIC CENTRE**
Purani Haveli, Hyderabad.
Phone : 040-32901219

**G. K. COMMUNICATIONS**
K.G. Road,
Nandikotkur, Kurnool dist.
Cell : 9866466685
9440014224, 9885955981

**AZIZUR RAHMAN YUNUS**
B1/79, Western Colony,
Srisailam Dam (East) Kurnool Dist.
Cell : 9849492445, 9866024962

**DECCAN TRADERS**
Near Water Tank, Hyderabad-2

teluguislam.net

بسم الله الرحمن الرحيم

"نضر الله امرءا سمع منا حديثا فبلغه" (ابن ماجه)

"మా నుండి హదీసు విని దాన్ని ఇతరుల దాకా చేరవేసిన వ్యక్తిని దేవుడు చల్లగా చూడాలి!" (ఇబ్నెమాజా)

**"తఫ్‌హీముస్సున్నహ్" ప్రణాళిక పరిచయం"**

పరలోకంలో ముక్తిని సాధించటం కోసం దేవుడు విశ్వాసం, సదాచరణల్ని షరతులుగా ఉంచాడు. కనుక దేవుని దృష్టిలో విశ్వాసానికి, సదాచరణకు అనుగుణమైన పనులు ఏవి? అనే ప్రశ్న చాలా ముఖ్యమైనది. దైవగ్రంథం, దైవప్రవక్త (సల్లం) విధానం ద్వారా రుజువయిన విశ్వాసం, సదాచరణలే ఆమోదయోగ్యమైనవి. దైవగ్రంథం, దైవప్రవక్త విధానం ద్వారా రుజువు కాని విశ్వాసం, కర్మలు అన్నీ కూడా దైవసన్నిధిలో త్రోసిపుచ్చదగినవే. ఎందుకంటే దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు:

"ఎవరయినా మా ఈ ధర్మంలో నిరాధారమైన విషయమేదయినా ప్రవేశపెడితే అది నిర్ద్వంద్వంగా త్రోసిపుచ్చదగినది." (బుఖారీ-ముస్లిం)

నేడు మన సమాజానికి సంబంధించి అన్నిటికన్నా విచారకరమైన విషయం ఏమిటంటే, చాలామంది సామాన్య ప్రజలు గ్రంథ జ్ఞానం, దైవప్రవక్త విధానం పట్ల అవగాహన లేకపోవటం చేత అనుచితమైన విశ్వాసాల్ని, కర్మల్ని ఆదరిస్తున్నారు. నిజానికి అవన్నీ పూర్వీకుల అంధానుకరణ, సామాజిక దురాచారాలు, వంశపారంపర్యంగా వస్తున్న ఆచారవ్యవహారాలు, వంచనా శిల్ప నిష్ణాతుల ద్వారా వెలుగులోకి వచ్చిన వినూత్న పోకడల, సహవాస దోషం వల్ల అబ్బిన ఆచారాలు మాత్రమే. ప్రళయ దినాన ఇలాంటి ఆచారాలు లాభానికి బదులు నష్టానికి గురిచేస్తాయి. అల్లాహ్ రక్షించుగాక!

దైవగ్రంథం, దైవప్రవక్త విధానాల వెలుగులో సామాన్య ప్రజానీకానికి సరయిన మార్గదర్శకత్వం అందజేయాలన్న ఉద్దేశ్యంతో "తఫ్‌హీముస్సున్నహ్" అనే పేరుతో ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించటం జరిగింది. అందులో భాగంగానే వివిధ అంశాలకు సంబంధించి సంక్షిప్తమైన, అందమైన పుస్తకాలను ప్రచురించటం జరుగుతోంది. ఇప్పటివరకు ప్రచురించబడిన పుస్తకాల ముఖచిత్రాలను మీరు ఈ పుస్తకం వెనుకభాగంలో చూడగలరు. దైవకృప వల్ల ఈ పుస్తకాలు ఉర్దూ, ఆంగ్లం, తెలుగు భాషల్లో కొన్ని వేలసంఖ్యలో ఉచితంగా పంపిణీ చేయబడ్డాయి. అయితే ఈ పుస్తకాల

పునర్ముద్రణకు అయ్యే ఖర్చుల దృష్ట్యా మేము ఇక నుంచి వీటికి నామమాత్రపు మూల్యాన్ని నిర్ణయిస్తున్నాం. దీని ద్వారా పాఠకులు ఈ పుస్తకాలను మరింత బాధ్యతా భావంతో పఠిస్తారని ఆశిస్తున్నాం.

భారతదేశంలో హిందీ భాషకున్న ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మేము మాకున్న పరిమితమైన వనరులతోనే ఈ పుస్తకాలను హిందీలోకి కూడా అనువదించి ప్రచురించాలని నిర్ణయించాం. దైవగ్రంథం, దైవప్రవక్త విధాన ప్రచారం ఓ నిరంతర పుణ్యకార్యం. అది ప్రళయం వరకూ కొనసాగుతూనే ఉంటుంది. స్తోమత గలవారు "నా ఒక్క మాట నయినా ప్రజలకు చేరవేయండి" అన్న దైవప్రవక్త దివ్యవచనాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ పుణ్యకార్యంలో తమవంతు సహాయ సహకారాలనందించి ఇహపరలోకాల్లోనూ సాఫల్యాన్ని పొందగలరని ఆశిస్తున్నాం.

"అల్లాహ్ తాను కోరిన వారిని తన పనికోసం ఎన్నుకుంటాడు,
తనవైపుకు మరలిన వారికి సన్మార్గాన్ని ప్రసాదిస్తాడు."

**మా చిరునామా.**


**ASHFAQ MAQSOOD**
Hadith Publications,
H.No.12-2-835, Asif Nagar,
Mehdipatnam,
Hyderabad-500 028, (A.P.)
Ph: 23531153.

**AZIZUR RAHMAN YUNUS**
B1/79, Western Colony,
Sri Sailam Dam (East)
Kurnool Dist–518 102
Cell : 9849492445,
9866024962

teluguislam.net

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | రూపు రేఖలు | 11 |
| | వంశధార | 12 |
| | ప్రవక్త జీవిత చరిత్ర | 13 |
| | తొలిపలుకులు | 20 |
| 1 | దరూద్ షరీఫ్ భావం | 30 |
| 2 | దైవ ప్రవక్తలందరిపై దరూద్ పంపాలి | 31 |
| 3 | దరూద్ షరీఫ్ ప్రాశస్త్యం | 32 |
| 4 | దరూద్ షరీఫ్ ప్రాముఖ్యత | 39 |
| 5 | మస్నూన్ దరూద్ వాక్యాలు | 43 |
| 6 | దరూద్ షరీఫ్ పఠించే సందర్భాలు | 52 |
| 7 | బలహీనమైన కల్పితమైన హదీసులు | 60 |

# హదీసు వివరాల సంక్షిప్త బోధన

హదీస్ : ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి పలుకు లేదా ఆయన యెదుట ఆయన అనుమతి పొందిన పలుకు లేదా కార్యం.

**హదీసు ఐదు రకాలు**

1. మర్‌ఫూ 2. ముతవాతిర్, 3. మౌఖూఫ్ 4. మఖ్తూ 5. ఆహాద్

**1. మర్‌ఫూ** : ఏదైనా హదీసును ప్రవక్తగారి సహాబీ (అనుచరుడు) ప్రవక్తగారి పేరుతో సహా తెలిపితే అది మర్‌ఫూ అవుతుంది.

**2. ముతవాతిర్** : ఒక హదీస్ యొక్క ఉల్లేఖికుల సంఖ్య ప్రతికాలంలోనూ అత్యధికంగా ఉండి వారు అసత్యం పలుకలేనంత ఆధిక్యతలో ఉంటే ఆ హదీసు ముతవాతిర్ అవుతుంది.

**3. మౌఖూఫ్** : ఎవరైనా సహాబీ ప్రవక్తగారి ప్రస్తావన లేకుండానే ఏదైనా హదీసు తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది మౌఖూఫ్ అవుతుంది.

**4. మఖ్తూ** : ఎవరైనా తాబయీ ఈ (ప్రవక్తగారి) అనుచరుని శిష్యుడు) ప్రవక్త మరియు సహాబీను ప్రస్తావించకుండా ఏదైనా హదీస్ తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది "మఖ్తూ" అవుతుంది.

**5. ఆహాద్** : ఒక హదీసును పేర్కొనే వారి సంఖ్య ముతవాతిర్‌ను పేర్కొనే వారి సంఖ్య కంటే తక్కువగా ఉంటే అటువంటి హదీసులు ఆహాద్ అనబడతాయి.

**ఆహాద్ ఆరు రకాలు:** 1. మష్‌హూర్. 2. అజీజ్ 3. గరీబ్ 4. మఖ్బూల్ 5. గైర్ మఖ్బూల్, 6. జయీఫ్.

**గరీబ్** : ఒక హదీస్‌ను పేర్కొనే వారు ఏ కాలంలోనైనా ఒక్కరే ఉంటే అది గరీబ్ అనబడుతుంది.

**జయీఫ్** : ఏదైనా హదీస్ సహీహ్ మరియు హసన్ హదీసుల నియమాలకు తగనిదై ఉన్నా, హదీస్ పేర్కొనే వారి వరుసనుండి ఏ ఒక్కరైనా లోపించినా లేదా హదీస్ పేర్కొనే వారిలో ఎవరైనా నిందితుడు ఉన్నా అటువంటి హదీస్ జయీఫ్ (బలహీనమైనది) అన బడుతుంది.

**మౌజూ** : ఏదైనా హదీసును పేర్కొనేవాడు హదీసుల విషయంలో అసత్యం పలుకువాడని చూపించబడితే అతను పేర్కొనే వచనం హదీసె మౌజూ అనబడుతుంది.

teluguislam.net

# ఈ కృషి శ్లాఘనీయం

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ وَ الصَّلَاةُ وَ السَّلَامُ عَلٰى عَبْدِهٖ وَ رَسُوْلِهٖ مُحَمَّدٍ سَيِّدِ الْمُرْسَلِيْنَ وَ عَلٰى آلِهٖ وَ صَحْبِهٖ وَ مَنِ اهْتَدٰى بِهَدْيِهٖ اِلٰى يَوْمِ الدِّيْنِ اَمَّا بَعْدُ!

ఇస్లాం ఆవిర్భవించిన కాలంలో దాన్ని విశ్వసించిన వారి ముందున్న మార్గం ఒక్కటే- ఇస్లాం సందేశ ప్రదాత (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రసాదించిన దాన్ని పుచ్చుకోవటం, ఆయన (స) ఆపిన విషయాల జోలికి పోకుండా ఉండటం! రాను రానూ ఆయన (సఅసం) సందేశ కార్యక్రమం వికాసమొందింది. సందేహ నివృత్తికై ఒక మౌలిక సూత్రాన్ని పదేపదే ఉపదేశించవలసిన అవసరం ఏర్పడింది. అదేమిటంటే:

يَا اَيُّهَا الَّذِيْنَ آمَنُوْا اَطِيْعُوا اللّٰهَ وَ اَطِيْعُوا الرَّسُوْلَ وَ لَا تُبْطِلُوْا اَعْمَالَكُمْ

(ఓ విశ్వాసులారా! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపండి. మీ కర్మలను వ్యర్థం చేసుకోకండి - సూరె ముహమ్మద్-33). ముహమ్మద్ అనుచర సమాజం ఈ సూత్రానికి కట్టుబడి ఉన్నంతకాలం శ్రేయో సాఫల్యాలు దాని పాదాక్రాంతమవుతూ ఉండేవి. అయితే ముస్లిం సమాజం విస్తరించిన కొద్దీ అందులో బుద్ధి, హేతువుల ఆధారంగా నిర్ణయాలు గైకొనాలని కోరేవారు పుట్టుకు వచ్చారు. వాళ్ళు దైవాదేశాలను, ధార్మిక సూత్రాలను తమ బుద్ధీ వివేచనాల కనుగుణంగా పరికించటం మొదలెట్టారు. తమ ఆలోచనల కనుగుణంగా వాళ్ళు వేర్వేరు కుంపట్లు పెట్టుకోసాగారు. పర్యవసానంగా శ్రేష్ఠసమాజం అధోగతి వైపునకు పయనించసాగింది. ఇమామ్ మాలిక్ (రహ్మాలై) ఈ వ్యాధికి గొప్ప చికిత్సను సూచించారు: "ఈ ఉమ్మత్ తొలి దశ దేంతో బాగుపడిందో చివరి దశ కూడా దాంతోనే బాగుపడుతుంది." అంటే దైవ గ్రంథాన్ని, దైవప్రవక్త (సఅసం) విధానాన్ని ఖచ్చితంగా అనుసరించటమే దీనికి చికిత్స అన్నమాట! కాని శోచనీయమైన విషయం ఏమిటంటే నేడు ముస్లిం సమాజంలో లోపించింది కూడా ఇదే. ఇమామ్ మాలిక్ సూచించిన చికిత్సే దీనికి తగినది.

ఇక్బాల్ కీలానీగారు ఈ చికిత్సకై తన వంతు కృషి చేయటం సంతోషకరం. రియాజ్‌లోని మలిక్ సవూద్ యూనివర్శిటీ అధ్యాపకులైన ఇక్బాల్ కీలానీ గారు చాలా కాలంగా ధార్మిక ఉద్యమాలతో అనుబంధం ఉన్నవారు. ఆయన చేస్తున్న ఈ రచనలను బట్టి, ముస్లిం సమాజాన్ని స్వచ్ఛమైన దైవగ్రంథం, దైవప్రవక్త (స) విధానం వైపునకు పురికొల్పుతున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. తాత్విక చర్చల్లో నుంచి, హేతువు తర్కవ భర్జనల నుంచి నేటి ముస్లింలను వెలికి తీసి వారికి నేరుగా దైవగ్రంథ, దైవప్రవక్త (స) విధానాలను పరిచయం చేయటం ఎంతైనా అవసరం.

ఇక్బాల్ కీలానీ గారు చేస్తున్నది కూడా ఇదే. ఆది నుంచి అంతం వరకూ అనుదినం ఎదురయ్యే సమస్యలకు సమాధానం కేవలం దైవగ్రంథం-దైవప్రవక్త (స) సంప్రదాయం వెలుగులో అన్వేషించటం బహుదా ప్రశంస నీయం. ఈ ప్రయత్నంలో భాగంగా ఆయన ఒకటి కాదు, అనేక పుస్తకాలను తయారు చేశారు. ముఖ్యంగా విద్యార్థుల, నవయువకుల సంస్కరణను ఉద్దేశ్యించిన సమగ్రమయిన, విలువైన పుస్తకాలు వెలుగులోకి వచ్చాయి.

సమస్యలను, ధర్మోపదేశాలను విడమరచి చెప్పడానికి ఈయన అనుస రించిన పంథా కూడా విలక్షణమైనది, స్పష్టమైనది. అందులో ఒక మీమాంసకు గానీ, అభిప్రాయ భేదానికి గానీ తావేలేదు.

దైవకృప వల్ల మౌలానా కీలానీగారి రచనల ద్వారా నవతరానికి ఎంతో మేలు జరిగింది. మార్గదర్శకత్వం లభించింది. దైవప్రవక్త (సఅసం) విధానాన్ని పూస గుచ్చినట్లుగా తెలిపే ఈ రచనలను వారెంతో ఆస్వాదించారు. కారుణ్య ప్రభువు అయిన అల్లాహ్ దీని సత్ప్రభావాన్ని ప్రళయ దినం వరకూ వెలకొల్పి ఉంచుగాక! రచయితకు, పాఠకులకు ఉత్తమ ప్రతిఫలం ప్రసాదించు గాక! ఆమీన్.

– సఫీవుర్రహ్మాన్ ముబారక్‌పూరీ

teluguislam.net

عن انس رضي الله عنه

قال رسول الله صلى الله عليه وسلم

لَا يُؤْمِنُ اَحَدُكُمْ حَتّٰى

اَكُوْنَ اَحَبَّ اِلَيْهِ مِنْ وَلَدِهٖ

وَوَالِدِهٖ وَالنَّاسِ اَجْمَعِيْنَ

(رواه احمد والبخاري والمسلم

والترمذي والنسائي وابن ماجه)

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు:

"తల్లిదండ్రులు, భార్యాపిల్లలు, ప్రపంచంలోని ఇతర మానవులందరి కన్నా నన్ను ఎక్కువగా అభిమానించనంత వరకు మీలో ఏ ఒక్కడూ నిజమైన విశ్వాసి కాజాలడు."

(అహ్మద్, బుఖారీ, ముస్లిం, తిర్మిజీ, నసాయి ఇబ్నెమాజా)

وَأَحْسَنُ مِنْكَ لَمْ تَرَ قَطُّ عَيْنِي
وَأَجْمَلُ مِنْكَ لَمْ تَلِدِ النِّسَاءُ
خُلِقْتَ مُبَرَّأً مِنْ كُلِّ عَيْبٍ !
كَأَنَّكَ قَدْ خُلِقْتَ كَمَا تَشَاءُ

حضرت حسان بن ثابت رضی اللہ عنہ

నీ కన్నా సుందర స్వరూపుణ్ణి ఎవరి కళ్లూ చూడలేదు.
నీకన్నా అందగాడు ఏ స్త్రీ కడుపునా పుట్టలేదు.
నీవు నీ యిష్టంతో, నీ అంగీకారంతో పుట్టినట్లు
ఎలాంటి లోపాలూ లేకుండా పరిపూర్ణంగా ఉన్నావు.

-హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్ (రజి)

teluguislam.net



# రూపురేఖలు

ఉమ్మె మాబద్ (రజి.అన్హా) ఇలా వర్ణించింది:

నేనొకాయన్ని చూశాను. ఆయనది

విశాలంగా కాంతిలీనుతూ ఉండే ముఖారవిందం, ముచ్చటైన నడవడిక మధ్యస్థ పొట్టతో, నిండయిన శిరోజాలతో, అందమైన శిలా విగ్రహం లాగుంటారు.

మెరిసేటి కళ్లు, గుబురుగా ఉండే కనురెప్పలు,

గంభీరస్వరం, ఎత్తయిన మెడ, గుబురుగడ్డం, విలువంటి సన్నటి కనుబొమ్మలు.

ఆయన మౌనంలో హుందాతనం ఉట్టిపడుతుంది, మాట్లాడితే ముత్యాలు రాలిపడతాయి.

దూరం నుంచి చూస్తే అందంగా మనోహరంగా కనిపిస్తారు. దగ్గరికెళితే రెట్టింపు అందంతో సాక్షాత్కరిస్తారు.

తేనెలొలుకు పలుకులు, ఆచితూచి వెలువడే పదాలు, సంభాషణ మణీ మాణిక్యాల ప్రవాహంలా ఉంటుంది.

ఆయన మరీ అంత పొట్టీ కాదు. పొడగరీ కాదు, మధ్యస్తంగా ఎలాంటి లోపాలూ లేకుండా ఆకర్షణీయంగా ఉంటారు.

వసంతం విరబూసిన లేతకొమ్మలాగా, కళ్లను కట్టిపడేసే, మంత్ర ముగ్ధుల్ని చేసే సుందర స్వరూపిలాగుంటారు.

ఆయన మాట్లాడితే అంతటా నిశ్శబ్దం ఆవరిస్తుంది. ఆయన ఆదేశమిస్తే ఉరుకులు పరుగులు మొదలవుతాయి.

ఆయన నిర్వేది కారు. వదరుబోతూ కారు.

(ముస్తద్రక్ హాకిమ్ సౌజన్యంతో)

# వంశధార

ఆదం అలైహిస్సలాం
↓
షీస్ అలైహిస్సలాం
↓
అనోష్
↓
ఖీనాన్
↓
మల్‌హల్ ఏల్
↓
యారిద్
↓
అఖ్‌నో
↓
ఇద్రీస్ అలైహిస్సలాం
↓
నతూ షాయిహ్
↓
లాముక్
↓
నూహ్ అలైహిస్సలాం
↓
సామ్
↓
అర్‌ఫక్‌షాద్
ఆబిర్
↓
ఫాయిజ్
↓
రవూ
↓
సర్వజ్
↓
నాహూర్
↓
తారహ్ (అజర్)
↓
ఇబ్రాహీమ్
↓
అలైహిస్సలాం
↓
ఇస్మాయీల్
↓
అలైహిస్సలాం
↓
ఖీదార్
↓
ఇరామ్
↓
ఔజ్
↓
మజీ
↓
సుమై
↓
జారిహ్
↓
నాహిస్
↓
మక్‌సర్
↓
ఈహామ్
↓
అఖ్‌నాద్
↓
ఐసర్
↓
జీషాన్
↓
ఐజీ
↓
అర్‌అవా
↓
యల్‌హన్
↓
యహ్‌జన్
↓
యస్‌రబి
↓
సబ్‌ఙ్
↓
హమ్‌దాన్
↓
అద్దుఆ
↓
ఉబైద్
↓
అబ్‌ఖర్
↓
ఐఫీ
↓
మాఖీ
↓
నాహిష్
↓
జాహిమ్
↓
తాబిఖ్
↓
యద్‌లాఫ్
↓
బల్‌దాస్
↓
హిజా
↓
నాషిద్
↓
అవామ్
↓
ఉబై
↓
ఖమ్‌వాల్
↓
బోజ్
↓
ఔస్
↓
సలామాన్
↓
హుమైసీ
↓
అదూ
↓
అద్‌నాన్
↓
మాద్
↓
నజ్జార్
↓
ముజర్
↓
ఇల్‌యాస్
↓
మద్‌రకా
↓
ఖుజైమా
↓
కినాన
↓
నజర్
↓
మాలిక్
↓
ఫహర్ (ఖురైష్)
↓
గాలిబ్
↓
లవీ
↓
కాబ్
↓
ముర్రా
↓
కిలాబ్
↓
ఖుసీ
↓
అబ్దెమునాఫ్
↓
హాషిమ్
↓
అబ్దుల్ ముత్తలిబ్
↓
అబ్దుల్లాహ్
↓
హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం.

teluguislam.net


# ప్రవక్త జీవిత చరిత్ర

(టూకీగా)

## క్రీ.శ.571 ఏప్రిల్22:

ఫీల్ సంఘటన జరిగిన యాభై లేక యాభై ఐదు రోజుల తర్వాత క్రీ.శ. 571 వ సంవత్సరం ఏప్రిల్ 22వ తేదీన అనగా రబీవుల్ అవ్వల్ మాసం తొమ్మిదో తేదీన వసంత ఋతువుకాలంలో మక్కా నగరంలో సోమవారం నాడు దైవప్రవక్త (సల్లం) జన్మించారు.

## మీలాదున్నబీ శకం 4 లేక 5వ సంవత్సరం:

నాలుగు లేక ఐదేళ్ల ప్రాయంలో ఆయన బనూ సాద్ తెగవారిలో ఉన్నప్పుడు తొలి హృదయ శుద్ధి సంఘటన జరిగింది.

## మీలాదున్నబీ 6వ యేట:

ఆరేళ్ల ప్రాయంలో తల్లి చనిపోయింది.

## మీలాదున్నబీ శకం 16వ యేట:

పదహారేళ్ల ప్రాయంలో "హిల్ఫుల్ ఫుజూల్" అనే ఒక సంఘసంస్కరణ కార్యంలో పాల్గొన్నారు.

## మీలాదున్నబీ శకం 25వ యేట:

పాతికేళ్ళ వయస్సులో హజ్రత్ ఖదీజా (రజి. అన్హా)ను వివాహమాడారు.

## మీలాదున్నబీ శకం 35వ యేట:

ముప్పై ఐదేండ్ల వయసులో కాబాగృహ పునర్నిర్మాణ సందర్భంగా హజ్రెఅస్వద్ (నల్లరాయి)ని ప్రతిష్ఠాపించే విషయమై తిరుగులేని తీర్పుని వెలువరించి మక్కానగరాన్ని అంతర్యుద్ధం నుండి కాపాడారు.

## మీలాదున్నబీ శకం 41వ యేట:

నలభై సంవత్సరాల ఆరునెలల పన్నెండు రోజుల ప్రాయంలో క్రీ.శ. ఆగస్టు 10వ తేదీన అనగా రమజాన్ మాసం 21వ తేదీ సోమవారం నాడు జిబ్రయీల్

దూత తొట్టతొలిసారిగా దైవవాణిని తీసుకొని 'హిరా' కొండగుహకు వచ్చారు. అప్పుడే ఆయనకు నబువ్వత్ (ప్రవక్త పదవి) లభించింది.

## నబువ్వత్ శకం 6వ యేట:

అబూజహల్ ఆయన్ని హత్యచేయటానికి కుట్ర పన్నాడు.

## నబువ్వత్ శకం 7వ యేట:

నలభై ఏడేళ్ల వయసులో మక్కా నుండి బహిష్కరించబడి "షిబె అబూతాలిబ్' అనే కనుమలో ఆంక్షలతో కూడిన జీవితం గడిపారు.

## నబువ్వత్ శకం 10వ యేట:

"షిబె అబూతాలిబ్" నిర్బంధ జీవితం నుండి విముక్తులయ్యారు. ఆ సంవత్సరమే భార్య హజ్రత్ ఖదీజా (రజి. అన్హా), బాబాయి అబూ తాలిబ్‌లు మరణించారు. హజ్రత్ సౌదా (రజి. అన్హా) ను వివాహం చేసుకున్నారు. ధర్మ ప్రచార నిమిత్తం తాయెఫ్ నగరాన్ని పర్యటించారు.

## నబువ్వత్ శకం 11వ యేట:

తొలిసారిగా మదీనా నగరానికి చెందిన ఆరుగురు అదృష్టవంతులు ఇస్లాం స్వీకరించారు. హజ్రత్ ఆయిషా (రజి. అనహా)తో వివాహం జరిగింది. కాని అప్పుడే అంపకాలు జరగలేదు.

## నబువ్వత్ శకం 12వ యేట:

రెండవ హృదయ శుద్ధి సంఘటన, మేరాజ్ (గగన యాత్ర) సంఘటన, ఇంకా ఉఖ్‌బా సానియా లాంటి ముఖ్యమైన సంఘటనలు జరిగాయి.

## నబువ్వత్ శకం 13వ యేట, హిజ్రత్ శకం మొదటి సంవత్సరం:

సఫర్ మాసం 26వ తేదీన ఖురైషులు సామూహికంగా దైవప్రవక్త (సల్లం)ను హతమార్చాలని నిర్ణయం గైకొన్నారు. సఫర్ మాసం 27వ తేదీన అనగా క్రీ.శ. 622 వ సంవత్సరం సెప్టెంబరు పదమూడో తేదీన ఆయన మక్కానగరానికి వీడ్కోలు పలికి అక్కడి నుండి వలసపోయారు. రబీవుల్ అవ్వల్ పన్నెండో తేదీన అనగా క్రీ.శ. 622 సెప్టెంబరు 27వ తేదీ శుక్రవారం నాడు మదీనాకు వెళ్ళి అక్కడ అబూ అయ్యూబ్ అన్సారీ (రజి) ఇంటి ముందు ఆగారు. ఈ సంవత్సరమే హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) గారి అంపకం జరిగింది.

teluguislam.net



## హి.శ. 2వ యేట:

బవాయుద్ధం, బవాత్ యుద్ధం, సఫ్వాన్ లేక బద్రె ఊలా యుద్ధం, జుల్ అషీరా యుద్ధం, బద్రుల్ కుబ్రా యుద్ధం, బనూఖైనుఖా యుద్ధం, సవీఖ్ యుద్ధం, బనూ సలీం యుద్ధం లాంటి ముఖ్యయుద్ధాలు జరిగాయి. దైవప్రవక్తను హతమార్చటానికి మూడో విఫల ప్రయత్నం జరిగింది.

## హి.శ. 3వయేట:

గిత్ఫాన్ యుద్ధం, నజ్రాన్ యుద్ధం, ఉహుద్ యుద్ధం, హమ్రావుల్ అసద్ యుద్ధాలు జరిగాయి. హఫ్సా (రజి. అన్హా), జైనబ్ బిన్తె ఖుజైమా (రజి. అన్హా)లతో వివాహం జరిగింది.

## హి.శ. 4వ యేట:

రజీ, బీరె మవూనా లాంటి విషాద సంఘటనలతో పాటు బనూ నజీర్ ముట్టడింపు, బద్రుల్ ఉఖ్రా యుద్ధాలు జరిగాయి. ఉమ్మె సలమా (రజి. అనహా) తో వివాహం జరిగింది. జైనబ్ బిన్తె ఖుజైమా (రజి.అన్హా) తనువు చాలించారు.

## హి.శ. 5వ యేట:

దూమా అల్జుందల్, బనూముస్తలిక్, అహ్జాబ్ లేక కందక యుద్ధం, బనూ ఖురైజా యుద్ధాలు జరిగాయి. హజ్రత్ ఆయిషా (రజి. అనహా) మీద అపనిందలు మోపటం జరిగింది. జైనబ్ బిన్తె జహష్, జువైరియాలతో వివాహం అయింది.

ఉరైనీన్ యుద్ధం, హుదైబియా ఒప్పందంలాంటి సంఘటనలు జరిగాయి. ఉమ్మె హబీబా (రజి. అన్హా) తో వివాహం జరిగింది.

## హి.శ. 7వ యేట:

రాజుల, చక్రవర్తుల పేర ఇస్లాం సందేశ లేఖలు వ్రాయించారు. గాబా, ఖైబర్, వాదియుల్ ఖురా, జాతుర్రిఖా యుద్ధాలు జరిగాయి. ఆయనకు మేకమాంసంలో విషం కలిపి తినిపించే ప్రయత్నం జరిగింది. సఫియా, మైమూనా(రజీ)లను వివాహమాడారు. తన అనుచరులతో పాటు ఖజా ఉమ్రా నెరవేర్చారు.

## హి.శ. 8వ యేట:

మౌతా, ఫతే మక్కా, హునైన్ లేక హవాజిన్, తాయిఫ్ యుద్ధాలు జరిగాయి. కూతురు జైనబ్ (రజి. అనహా), కుమారుడు ఇబ్రాహీమ్లు చనిపోయారు.

## హి.శ. 9వ యేట:

విదేశాలతో తబూక్ యుద్ధం జరిగింది. వ్యభిచారం చేశానని ఒప్పుకున్న ఒక మహిళకు శిలాశిక్ష విధించారు. ఎన్నో బృందాలు ఇస్లాం స్వీకరించటానికి ఆయన సన్నిధికి వచ్చాయి.

## హి.శ. 10వ యేట:

అంతిమ హజ్ చేశారు.

## హి.శ. 11వ యేట:

సఫర్ మాసం 29వ తేదీ సోమవారం నాడు మరణ వ్యాధికి గురయ్యారు. రబీవుల్ అవ్వల్ పన్నెండో తేదీ సోమవారం నాడు ప్రొద్దెక్కిన తర్వాత ఆయన శుభాత్మ దేహ పంజరాన్ని వీడిపోయింది. అప్పటికి ఆయన వయస్సు 63 సంవత్సరాల నాలుగు రోజులు.

రబీవుల్ అవ్వల్ మాసం పధ్నాలుగో తేదీ బుధవారం నాటి రాత్రి హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) కుటీరంలో ఆయనకు ఖనన సంస్కారాలు జరిపారు.

# సతీమణులు

| పేరు తండ్రిపేరుతో సహా | వైవాహిక స్థితి | వివాహం జరిగిన యేడు | వివాహ సమయంలో వయసు | వివాహ సమయంలో దైవప్రవక్త (సల్లం)వయస్సు | మరణం | జీవితకాలం | వైవాహిక జీవిత కాలం |
|---|---|---|---|---|---|---|---|
| ఖువైలిద్ కూతురు హజ్రత్ ఖదీజా | విధవ | మీలాదున్నబీ 25వ యేట | 40 సం॥ | 25 సం॥ | నబువ్వత్ శకం 10వ యేట | 65 సం॥ | 25 సం॥ |
| జమఅ కుమార్తె సౌదా (రజి. అన్హా) | విధవ | నబువ్వత్ శకం 10వ యేట | 50 సం॥ | 50 సం॥ | హి.శ. 19వ యేట | 72 సం॥ | 14 సం॥ |
| అబూబక్ర్ (రజి) కుమార్తె ఆయిషా (రజి. అన్హా) | కుమారి | నబువ్వత్ శకం 11వయేట | 9 సం॥ | 54 సం॥ | హి.శ. 57వ యేట | 63 సం॥ | 9 సం॥ |
| ఉమర్ (రజి)కుమార్తె హఫ్సా (రజి. అన్హా) | విధవ | హి.శ.3వ యేట | 22సం॥ | 55సం॥ | హి.శ. 41వ యేట | 59సం॥ | 8 సం॥ |
| ఖుజైమా కుమార్తె జైనబ్ (రజి. అన్హా) | " | హి.శ.3వ యేట | 30సం॥ | 55సం॥ | హి.శ. 30వ యేట | 30సం॥ | 3 నెలలు |
| అబూ ఉమయ్యా కుమార్తె ఉమ్మెసలమా (రజి. అన్హా) | " | హి.శ. 4వ యేట | 56సం॥ | 56సం॥ | హి.శ.60వ యేట | 80సం॥ | 7 సం॥ |
| జహష్ కుమార్తె జైనబ్ (రజి.అనహా) | విడాకులు పొందిన స్త్రీ | హి.శ.5వ యేట | 36సం॥ | 57సం॥ | హి.శ.25వ యేట | 51సం॥ | 6సం॥ |
| హారిస్ కుమార్తె జువైరియా (రజి.అన్) | విధవ | హి.శ.5వ యేట | 30 సం॥ | 57సం॥ | హి.శ.56వ యేట | 71సం॥ | 6సం॥ |
| అబూసుఫ్యాన్ కుమార్తె ఉమ్మె హబీబా(రజి.అన్హా) | " | హి.శ.6వ | 36సం॥ | 58సం॥ యేట | హి.శ. 44వ యేట | 73సం॥ | 6సం॥ |
| హుయ్ బిన్ అఖ్తబ్ కుమార్తె సఫియా (రజి.అన్హా) | " " | హి.శ.7వ యేట | 17సం॥ | 59సం॥ | హి.శ.50వ | 50సం॥ | 9నెలలు 3 సం॥లు |
| హారిస్ కుమార్తె మైమూన(రజి.అన్హా) | " | హి.శ.7వ యేట | 36 | 59 | హి.శ 51వ | 80సం॥ 3నెలలు | 3 సం॥ |

**గమనికలు:**

1) ఏకకాలంలో ఆయన వైవాహిక బంధంలో ఉండిన భార్యల గరిష్ఠ సంఖ్య 9.

2) హి.శ. 5వ యేట షమ్వూన్ కుమార్తె అయిన హజ్రత్ రైహానా (రజి. అన్హా) ఓ బానిసరాలుగా ఆయన దాంపత్యంలో చేరిపోయారు.

3) హి.శ 6వ సంవత్సరం తర్వాత ఆయన మారియా ఖిబ్తియా (రజి. అన్హా)ను తన దాంపత్య జీవితంలోకి చేర్చుకున్నారు.

# సంతానం

## ★ కుమారులు

1) ఖాసిం (రజి) : ఈయన హజ్రత్ ఖదీజా (రజి. అన్హా) కడుపున పుట్టారు. బాల్యంలోనే చనిపోయారు.

2) అబ్దుల్లాహ్ (తయ్యిబ్, తాహిర్) : ఖదీజా (రజి. అన్హా) కడుపున పుట్టారు. బాల్యంలోనే చనిపోయారు.

3) ఇబ్రాహీమ్ (రజి) : మారియా ఖిబ్తియా (రజి. అన్హా) కడుపున పుట్టారు. బాల్యంలోనే చనిపోయారు.

**గమనిక:** తయ్యిబ్, తాహిర్ అనేవి అబ్దుల్లాహ్ మారుపేర్లు.

## ★ కుమార్తెలు

1) హజ్రత్ జైనబ్ (రజి అన్హా): ఈమెకు హజ్రత్ అబుల్ ఆస్ (రజి)తో వివాహం అయింది.

2) హజ్రత్ రుఖయ్యా (రజి. అన్హా): ఈమెకు హజ్రత్ ఉస్మాన్ (రజి)తో వివాహం అయింది.

3) హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి. అన్హా): ఈమెకు హజ్రత్ ఉస్మాన్ (రజి)తో వివాహం అయింది.

4) హజ్రత్ ఫాతిమా జహ్రా (రజి. అన్హా): ఈమెకు హజ్రత్ అలీ (రజి)తో వివాహం అయింది.

★ **మనవళ్ళు, మనవరాళ్లు**

● హజ్రత్ జైనబ్ (రజి.అన్హా) నుండి: 1) హజ్రత్ అలీ (రజి) 2) ఒక బాబు. పేరు తెలీదు. 3) హజ్రత్ ఉమామా (రజి. అన్హా).

● హజ్రత్ రుఖయ్యా ( రజి.అన్హా) నుండి: హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి).

● హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ (రజి. అన్హా): ఈమెకు సంతానం లేరు.


● హజ్రత్ ఫాతిమా (రజి. అన్హా) నుండి:

1. హజ్రత్ హసన్ (రజి), 2) హజ్రత్ హుసైన్ (రజి), 3) హజ్రత్ ముహ్సిన్ (రజి), 4) హజ్రత్ ఉమ్మెకుల్సూమ్ (రజి. అన్హా), 5) హజ్రత్ రుఖయ్యా (రజి. అన్హా), 6) హజ్రత్ జీనత్ (రజి. అన్హా)

**గమనికలు:**

1) దైవప్రవక్త (సల్లం) సంతాన పరంపర ఆయన ఇద్దరు కూతుళ్లయిన హజ్రత్ రుఖయ్యా మరియు హజ్రత్ ఫాతిమా (రజి)ల ద్వారా మాత్రమే కొనసాగుతూ వస్తోందన్న విషయం గమనార్హం. హజ్రత్ రుఖయ్యా సంతానం "సాదాతె బనూ రుఖయ్యా" పేరుతో మరియు హజ్రత్ ఫాతిమా (రజి) సంతానం ""సాదాతె బనూ ఫాతిమా" పేరుతో ప్రసిద్ధి చెందారు.

2) "ఆలి ముహమ్మద్" అంటే ఆయన (సల్లం) ను అనుసరించే వారందరూ అని భావం. వారు ఆయనకు బంధువులయినా కాకపోయినా సరే;



# బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం

# తొలిపలుకులు

అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ వస్సలాతు వస్సలాము అలా సయ్యిదిల్ ముర్‌సలీన్ వల్ ఆఖిబతు లిల్ ముత్తఖీన్, అమ్మాబాద్.

జీవితంలో కాలం అత్యంత విలువైనది. కాలప్రవాహం నిరంతరంగా, నిరాఘాటంగా చాలా వేగంతో ప్రవహిస్తూ ఉంటుంది. కాలచక్రం మన మీద దయతలచి ఎక్కడా ఆగకుండా ముందుకు సాగి పోతూ మనల్ని జీవితంలో ఎదురయ్యే కష్టాలను, ఆపదలను సహించగలిగేలా చేస్తున్నది. గడిచే కాలం క్షతగాత్ర హృదయాలకు ఉపశమనాన్నీ, ఊరటనూ కలిగిస్తున్నది. ఒకవేళ ఈ కాల ప్రవాహమే గనక ఆగిపోతే భూమిపై మానవ ఉనికికే ప్రమాదం వాటిల్లుతుంది. ప్రతి మనిషీ ఓ శోకమూర్తిలా, కనిపిస్తాడు.

కొన్ని సంవత్సరాల క్రితం నా జీవితం కాల ప్రవాహంలోని సహజమైన ఎగుడు దిగుళ్ళను దాటుకుంటూ అతి వేగంగా ముందుకు సాగిపోతున్న సమయంలో హఠాత్తుగా కొన్ని అవాంఛనీయమైన సంఘటనలు జరిగాయి. వాటి మూలంగా నాకు రాత్రివేళ నిద్ర, పగటిపూట మనశ్శాంతి కరువయ్యాయి. దైనందిన కార్యకలాపాలన్నీ అస్తవ్యస్తమయిపోయాయి. ఇది నేను "నమాజ్ పుస్తకం" సంకలనం చేస్తున్న కాలం నాటి మాట.

ఈ రోజు దాని గురించి ఆలోచిస్తేనే చెప్పలేని ఆశ్చర్యం కలుగుతున్నది. అల్ప జ్ఞాని, పరిమిత సామర్థ్యం కలవాణ్ణి అయిన నేను ఇంత గొప్ప కార్యం ఎలా చేయగలిగానా అనిపిస్తోంది. వాస్తవం ఏమిటంటే నేను దైవప్రవక్త ప్రవచనాల సంకలనం, క్రోడీకరణ పనిలో పూర్తిగా లీనమయిపోయినందువల్ల బయటి ప్రపంచంలోని అల్లకల్లోల వాతావరణం నా మీద ప్రభావం చూపలేకపోయింది. ఆ విధంగా నేను ఎన్నో సమస్యల నుండి, బాధల నుండి సురక్షితంగా ఉండగలిగాను. అంతేకాదు, నా కార్యక్రమంలోనూ చెప్పదగిన ఆటంకం ఏమీ ఏర్పడలేదు. ఒకవేళ ఆ సమయంలో నేను నమాజ్ పుస్తకం పనిలో నిమగ్నుణ్ణై ఉండకపోయినట్లయితే, ఈ రోజు నా జీవితపు రూపురేఖలే మారిపోయి ఉండేవి. చెప్పొచ్చేదేమిటంటే దైవప్రవక్త ప్రవచనాలకు సంబంధించిన ఈ సంక్షిప్త సంకలనం-జీవితపు అత్యంత కఠినమైన, క్లిష్టతరమైన ప్రయాణంలో - నాకు ఓ

teluguislam.net



స్నేహితుడిగా, సానుభూతిపరుడిగా గోహదపడింది. నా దుఃఖంలో పాలు పంచుకున్నది. నా వల్ల ఎన్నో తప్పులు, ఎన్నో పాపాలు జరిగి ఉన్నప్పటికీ దేవుడు నన్నింతగా కరుణిస్తున్నాడంటే ఇదంతా దరూద్ షరీఫ్ శుభాల మూలంగానే జరిగి వుంటుందని నా నమ్మకం. హదీసులు చదువుతూ రాస్తూ ఉన్నప్పుడు మాటిమాటికీ ప్రవక్తల నాయకుడు, కారుణ్యమూర్తి, సత్యప్రవక్త అయిన ముహమ్మద్ (సల్లం) పేరు వచ్చినప్పుడల్లా ఆయన మీద దేవుని శాంతిశ్రేయాలు కురవాలని ప్రార్థించినందుకు నాకా మహాభాగ్యం లభించి ఉండనచ్చు. దైవప్రవక్త (సల్లం) తన అనుచరుడయిన ఉబై బిన్ కాబ్ (రజి)తో అన్న మాటలు అక్షరాలా సత్యం. "కాబ్! నువ్వు నీ మొత్తం ప్రార్థనను నా దరూద్ కోసం ప్రత్యేకించుకో. ఇహపరాల్లో నీకు కలిగే దుఃఖాలన్నిటికీ అది ఉపశమనంగా పనికి వస్తుంది" (తిర్మిజీ షరీఫ్).

దేవుడు తన గ్రంథంలో ఒకచోట ఇలా అన్నాడు :

"ఓ ముహమ్మద్ చెప్పేయండి, విశ్వాసులకు ఈ ఖురాన్ మార్గదర్శకం వహిస్తుందని, ఉపశమనాన్ని కలిగిస్తుందనీను".

దైవప్రవక్త (సల్లం) ప్రవచనాల విషయంలో కూడా నిస్సందేహంగా మనం ఈ మాట అనవచ్చు. ఆయన పలుకులు ప్రజలకు సన్మార్గం చూపించటంతో పాటు, ఉపశమనాన్ని కూడా ఇస్తాయి. ఇమామ్ రమాదీ (రహ్మాలై) తనకు సుస్తీ చేసినప్పుడల్లా తాను "నాకు హదీసు చదివి వినిపించండి. అందులో ఉపశమనం ఉంది" అని అంటారని బాగ్దాద్ చరిత్ర గ్రంథంలో వ్రాశారు. భారత ఉపఖండ ఆధ్యాత్మిక చరిత్రలో ప్రసిద్ధికెక్కిన ప్రముఖ హదీసువేత్త హజ్రత్ షాహ్ వలీయుల్లాహ్ గారి గురించి తెలియని వారుండరు. ఆయన తండ్రిగారైన షాహ్ అబ్దుర్రహీమ్ తరచూ ఇలా అంటుండేవారు: మాకు ధర్మసేవ చేసే భాగ్యమంతా దరూద్ షరీఫ్ శుభాల మూలంగానే లభించింది.

పండితులు సఖావీ (రహ్మాలై) 'ఖౌలుల్ బదీ' అనే గ్రంథంలో అనేకమంది హదీసువేత్తల స్వప్న విశేషాలను పొందుపరిచారు. ఆ గ్రంథం ప్రకారం కొంతమంది హదీసువేత్తలు హదీసులు వ్రాసే సమయంలో దైవప్రవక్త (సల్లం) ప్రస్తావన వచ్చినప్పుడల్లా దరూద్ షరీఫ్ పఠించటం, వ్రాయటం చేసేవారు. దాని మూలంగా వారి పాపాలన్నిటినీ మన్నించటం జరిగింది.

దైవప్రవక్త హదీసులు మరియు దరూద్ షరీఫ్‌ల మహిమల్ని, శుభాలను స్వానుభవంతో గ్రహించిన నేను "శుచీ శుభ్రతల పుస్తకం" తర్వాత "దైవప్రవక్త విధానానుసరణ" పుస్తకాన్ని రచించే ముందు "దరూద్ షరీఫ్ శుభాలు" అనే పుస్తకం

సంకలనం చేయాలని దృఢంగా నిశ్చయించుకున్నాను. అల్ హమ్దులిల్లాహ్! అల్లాహ్ నా ఆశను నెరవేర్చాడు. ఈ పుస్తకంలోని మేళ్లన్నీ కూడా దేవుని కృపతో, ఆయన అనుగ్రహంతో జరిగినవే. పోతే ఇందులోని లోపాలన్నీ నా స్వయంకృతాలు.

## దైవప్రవక్త సమాధి జీవితం - ఆయన ప్రజల సలాముకు జవాబు పలకటం

తనకు సలాం చేసే వారికి దైవప్రవక్త (సల్లం) తన సమాధిలో నుంచి ప్రతి సలాం చేస్తారని ప్రామాణికమైన హదీసు ద్వారా తెలుస్తోంది.

దైవప్రవక్త (సల్లం) సమాధిలో ఉండి ప్రజల సలాం ఎలా వింటారు?వారి సలాంకు జవాబు ఎలా చెబుతారు? అనే విషయాలను గురించి చర్చించినప్పుడు మనం ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ప్రాపంచిక జీవనం దృష్ట్యా సాధారణ మానవులకు ఏ విధంగా మరణం సంభవిస్తుందో అదేవిధంగా దైవప్రవక్త (సల్లం)కు కూడా మరణం సంభవించింది. దివ్య ఖురాన్‌లో దేవుడు పలుచోట్ల దైవప్రవక్త (సల్లం) కొరకు 'మరణం' అనే పదాన్ని ఉపయోగించాడు.

"ఓ ప్రవక్తా! నీవూ మరణిస్తావు, వారూ మరణిస్తారు." (అజ్ జుమర్ : 30)

ఆలి ఇమ్రాన్ సూరాలో ఇలా ప్రకటించబడింది :

"ముహమ్మద్ ఒక ప్రవక్త తప్ప మరేమీ కారు. అతనికి పూర్వం ఇంకా ఎందరో ప్రవక్తలు గతించారు. అలాంటప్పుడు ఒకవేళ అతను మరణిస్తే లేక హత్య చేయబడితే మీరు వెనుకంజవేసి మరలిపోతారా?" (ఆలి ఇమ్రాన్: 144)

అంబియా సూరాలో ఇలా చెప్పబడింది:

"ఓ ప్రవక్తా! శాశ్వత జీవితాన్ని మేము నీకు పూర్వం కూడా ఏ మానవునికీ ప్రసాదించలేదు. ఒకవేళ నీవు మరణిస్తే వారు మాత్రం శాశ్వతంగా జీవించి ఉంటారా?' (34వ సూక్తి)

దైవప్రవక్త(సల్లం) మరణించినప్పుడు ఆయన ప్రియ సహచరుడయిన హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) తన ఉపన్యాసంలో ఇలా ఎలుగెత్తి చాటారు :

"ముహమ్మద్‌ను పూజించేవారు ముహమ్మద్‌కు మరణం సంభవించిందన్న సత్యాన్ని గ్రహించాలి" (బుఖారీ షరీఫ్).

దైవప్రవక్త మరణానంతరం ఆయన పవిత్ర భౌతిక కాయానికి స్నానం చేయించి, వస్త్ర సంస్కారాలు చేయటం జరిగింది. ఆ తర్వాత జనాజా నమాజ్ ఆచరించి ఆయన

teluguislam.net


భౌతిక కాయాన్ని సమాధిలో ఉంచి మట్టితో పూడ్చేయటం జరిగింది. ఇది వాస్తవం. కనుక ప్రాపంచిక జీవితం దృష్ట్యా ఆయనకు మరణం సంభవించిందనే విషయంలో ఎలాంటి సందేహానికీ తావులేదు. అయితే ఆయన సమాధి జీవితం మాత్రం ఇతర దైవప్రవక్తలు, పుణ్యాత్ములు, అమరవీరులు, సజ్జనులందరి కంటే ఎంతో మెరుగ్గా, ఎక్కువ పరిపూర్ణంగా ఉంటుంది. సమాధి జీవితం గురించి ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఆ జీవితం మరణానికి ముందు ఉండే ప్రాపంచిక జీవితం లాగుండదు. అలా అని అది పూర్తిగా పరలోక జీవితం కూడా కాదు. దాని వాస్తవిక స్థితి కేవలం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. దివ్యఖురాన్‌లో దేవుడు ఈ విషయాన్ని ఎంతో స్పష్టంగా ఇలా ప్రకటించాడు:

> **"అల్లాహ్ మార్గంలో చంపబడిన వారిని "మృతులు" అని అనకండి. వాస్తవానికి వారు సజీవులు. కాని మీరు వారి జీవితాన్ని గ్రహించలేరు." (అల్‌బఖర : 154వ సూక్తి)**

సమాధి జీవితం గురించి వివరిస్తూ దేవుడు "మీరు ఆ స్థితిని గ్రహించలేరు" అని స్పష్టంగా చెప్పిన తర్వాత - దైవప్రవక్త (సల్లం) ప్రజల సలాం విని దానికి జవాబు చెప్పగల్గుతారంటే బహుశా ఆయన మనలాగే బ్రతికే ఉన్నారేమో? ఆయన సలాం వినగలిగినప్పుడు మనం చెప్పుకునే మాటలు మాత్రం ఎందుకు వినలేరు? అంటూ భౌతికంగా ఆలోచించటానికి ప్రయత్నించకూడదు. మన విశ్వాసం (ఈమాన్) కోరేదేమంటే మనం దేవుని, దైవప్రవక్త ఆదేశాలను యధాతథంగా ఆచరించాలి. ఏ విషయంలోనయితే షరీఅత్ మౌనం వహించిందో అలాంటి విషయాల్లో అనవసర సందేహాలకు, సంశయాలకు లోనవకుండా తెలిసిన విషయాలనే ఆచరించటానికి ప్రయత్నించాలి. ధర్మం, విశ్వాసాల రక్షణకు ఇదే అత్యంత సురక్షితమైన మార్గం.

## దైవప్రవక్తకు అగోచర జ్ఞానం లేదు

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు కొంతమంది దూతలకు ఒక బాధ్యతను అప్పగించాడు. వారు భువిలో సంచరిస్తూ ఉంటారు. ప్రజల్లో ఎవరయినా దరూద్ పఠిస్తే దాన్ని దైవప్రవక్తకు (అంటే నాకు) చేరవేస్తూ ఉంటారు (అహ్మద్, నసాయి, దారిమి). ఈ హదీసు ద్వారా దైవప్రవక్త (సల్లం) ఎల్లప్పుడూ తన సమాధిలోనే ఉంటారనీ, ఆయన సర్వాంతర్యామి కారని స్పష్టంగా అర్థమవుతోంది. ఒకవేళ ఆయనే గనక సర్వాంతర్యామి అయితే దైవదూతలు ఆయనకు దరూద్ చేరవేయవలసిన అవసరం ఏముంటుంది చెప్పండి?!

మరికొన్ని హదీసుల ప్రకారం దైవదూతలు ఫలానా దరూద్ ఫలానా అతని కుమారుడు పఠించాడని కూడా ఆయనకు తెలియపరుస్తారని బోధపడుతుంది. దీని ద్వారా కూడా దైవప్రవక్త (సల్లం)కు అగోచర జ్ఞానం లేదని తెలుస్తోంది. ఒకవేళ ఆయనకే గనక అగోచర జ్ఞానముంటే దైవదూతలు ఫలానా వ్యక్తి దరూద్ పఠించాడని ఆయనకు తెలియజేయవలసిన అవసరం ఏముంది?

## సంప్రదాయ విరుద్ధమయిన దరూద్‌లు -సలామ్‌లు

ప్రస్తుత కాలంలో ఇస్లాం ధర్మంలో క్రొత్తపోకడలు తామర తంపరలుగా పుట్టుకొస్తున్నాయి. ముఖ్యంగా ప్రార్థనలు, సంకీర్తనల్లో ఎన్ని కల్పిత విషయాలు చేర్చబడ్డాయంటే వాటి మూలంగా సంప్రదాయబద్ధమైన (మస్నూన్) ప్రార్థనలు, సంకీర్తనలు మరుగున పడిపోతున్నాయి. ఆఖరికి దరూద్, సలామ్‌లలో కూడా ఎన్నో కల్పితమైన, సంప్రదాయ విరుద్ధమైన విషయాలు చోటు చేసుకున్నాయి. ఉదా:- దరూదె తాజ్, దరూదె లిఖ్ఖీ, దరూదె ముఖద్దస్, దరూదె అక్బర్, దరూదె మాహీ, దరూదె తన్‌జైనా మొదలగునవి. వీటిలో ప్రతి ఒక్క దరూద్ పఠనానికి ఒక ప్రత్యేకమైన సమయం కేటాయించబడింది. పుస్తకాల్లో వాటికి వేర్వేరు ప్రయోజనాలు ఆపాదించబడ్డాయి. మరి చూడబోతే వాటిలో ఏ ఒక్క దరూద్ వాక్యాలు కూడా దైవప్రవక్త (సల్లం) చేత ప్రవచించబడినట్లు రుజువు కావటం లేదు. కనుక వాటిని పఠించే పద్ధతి, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు అన్నీ మాయమాటలు మాత్రమే.

షరీఅత్‌లో కల్పితమైన, సంప్రదాయ విరుద్ధమైన చర్యలకు పాల్పడటం మూలంగా కలిగే నష్టమేమిటో తెలుసుకోవటానికి ప్రతి ముస్లిం దైవప్రవక్త (సల్లం) ఆదేశాలను దృష్టిలో పెట్టుకోవాలి. లేకపోతే ఈ కొద్దిపాటి అమూల్యమైన జీవితంలో ఖర్చు చేయబడే సమయం, ధనం, ఇతర శక్తి సామర్థ్యాలన్నీ ప్రళయదినాన వృథా అయిపోయే ప్రమాదముంది.

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా ధర్మంలో షరీఅత్ పరంగా నిరాధారమైన పనికి శ్రీకారం చుడితే ఆ పని త్రోసిపుచ్చదగినది (బుఖారీ-ముస్లిం). అంటే దేవుని సన్నిధిలో దానికి ఎలాంటి పుణ్యం లభించదన్నమాట! వేరొక హదీసులో దైవప్రవక్త (సల్లం) "ధర్మంలో తలెత్తే ప్రతి క్రొత్త పోకడ మార్గభ్రష్టతే. మార్గభ్రష్టత నరకానికి గొనిపోతుంది" అని హెచ్చరించారు. (అబూ నయీమ్). ఈ సందర్భంగా ఇమామ్ బుఖారీ, ఇమామ్ ముస్లింలు వెలికితీసిన ఒక హదీసుని ప్రస్తావించటం చాలా ఉపయోగకరంగా ఉంటుందనుకుంటాను. ముగ్గురు మనుషులు దైవప్రవక్త సతీమణుల

teluguislam.net



దగ్గరికి వెళ్ళి దైవప్రవక్త ఆరాధనా పద్ధతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వారిలో ఒకతను 'నేను ఇప్పట్నుంచి ప్రతి రోజూ రాత్రంతా జాగారం చేస్తాను. అసలు విశ్రాంతే తీసుకోను'అని ప్రతినబూనాడు. రెండో వ్యక్తి, "నేను రేపట్నుంచి నిరంతరాయంగా ఉపవాసముంటాను. ఈ వ్రతాన్ని ఎన్నటికీ విరమించను" అని ఒట్టేసుకున్నాడు. "నేనయితే ఎన్నటికీ వివాహం చేసుకోను. అసలు స్త్రీలనే ముట్టుకోను' అని ప్రమాణం చేశాడు మూడోవ్యక్తి. దైవప్రవక్త (సల్లం)కు ఈ విషయం తెలియగానే ఆయన వారిని హెచ్చరిస్తూ, "దైవసాక్షి! నేను మీ అందరి కంటే ఎక్కువగా దైవానికి భయపడేవాడిని, నిష్ఠాగరిష్ఠుణ్ణి. అయినప్పటికీ నేను రాత్రిపూట ఆరాధనలు చేస్తాను, పడుకుంటాను కూడా. ఉపవాసాలుంటాను, అప్పుడప్పుడూ వాటిని విరమిస్తాను కూడా. అంతేకాదు, నేను స్త్రీలను వివాహం కూడా చేసుకున్నాను. కనుక జాగ్రత్త! ఎవరయితే నా విధానం పట్ల వైముఖ్య ధోరణికి పాల్పడతాడో అతనితో నాకెలాంటి సంబంధం లేదు" అని అన్నారు.

ప్రియ పాఠకులారా!

కాస్త ఆలోచించండి, ఆ ముగ్గురు వ్యక్తులు తమ ఉద్దేశ్యం ప్రకారం తాము వీలైనన్ని ఎక్కువ సత్కార్యాలు చేస్తున్నామనీ, ఎక్కువ పుణ్యం సంపాదించుకుంటున్నామని భావించారు. కాని వారు అవలంబించిన విధానం కల్పితమైనది, సంప్రదాయ విరుద్ధమైనది కనుక దైవప్రవక్త (సల్లం) వారి మాటల్ని తీవ్రంగా నిరసించారు. దరూద్ సలామ్‌ల సంగతి కూడా అంతే.

కల్పితమైన, సంప్రదాయ విరుద్ధమైన దరూద్, సలామ్‌లు పఠించటం వృథా ప్రయాస మాత్రమే. పైగా దానివల్ల దైవప్రవక్త అప్రసన్నతకు, దైవాగ్రహానికి గురి కావలసి వస్తుంది. అంచేత దైవప్రవక్త (సల్లం) ఉపదేశించిన దరూద్-సలామ్‌లను మాత్రమే పఠించాలి. గుర్తుంచుకోండి! ప్రపంచంలోని ఇతర సాధువులు, పుణ్యాత్ములందరూ కలిసి తయారు చేసిన ఎన్నో పలుకుల కన్నా దైవప్రవక్త (సల్లం) శుభ అధరాల నుండి వెలువడిన ఒక్క పలుకు ఎంతో అమూల్యమైనది, శ్రేష్ఠమైనదీను.

ఈ పుస్తకం సంకలనం కోసం హదీసుల్ని ఎంపిక చేసినప్పుడు 'సహీహ్' మరియు 'హసన్' కోవలకు చెందిన హదీసుల్ని మాత్రమే ఎంపిక చేసి పుస్తక ప్రామాణికతను కాపాడటానికి అన్ని విధాలా కృషి చేయటం జరిగింది. అయినప్పటికీ ఇందులో ఏదయినా బలహీనమైన హదీసు దొర్లిందని విద్యావంతులు మాకు తెలియపరిస్తే మేము వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటాం.

ఈ పుస్తకాన్ని సిద్ధపరచటంలో మిత్రులు జనాబ్ హాఫిజ్ అబ్దుర్రహ్మాన్ (రక్షణ శాఖ) గారు చెప్పదగిన పాత్రను నిర్వహించారు. మా నాన్నగారు హాఫిజ్ ముహమ్మద్ ఇద్రీస్ కైలానీ ముసాయిదాను పునఃపరిశీలించటంతో పాటు వ్రాత, ప్రచురణ పనుల్ని దగ్గరుండి జరిపించారు. మా నాన్నగారు హజ్రత్ మౌలానా ముహమ్మద్ ఇస్మాయిల్ సలఫీ (రహ్మాలై), హజ్రత్ మౌలానా ముహమ్మద్ అతావుల్లాహ్ హనీఫ్ (రహ్మాలై) లాంటి ప్రసిద్ధ పండితుల దగ్గర శిష్యరికం చేసిన ప్రముఖుల్లో ఒకరు. దస్తూరీలో బాగా పేరు మోసిన వ్యక్తి. ఉపాధి నిమిత్తం దస్తూరీ పని చేసిన కాలంలోనే ఆయన ఆరు ప్రామాణిక గ్రంథాలయిన (సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం, సుననె తిర్మిజీ, సుననె నసాయి, సుననె అబూదావూద్, సుననె ఇబ్నెమాజా)లనే గాక మిష్కాత్ షరీఫ్, దివ్యఖురాన్‌కు సంబంధించిన అనేక వ్యాఖ్యాన గ్రంథాలను కూడా ఆయన తన చేత్తో వ్రాశారు. మౌలానా అతావుల్లాహ్ హనీఫ్ గారు తన ప్రసిద్ధ గ్రంథమైన "తాలీఖాతె సలఫియా" (నసాయీ షరీఫ్ వ్యాఖ్యాన) గ్రంథాన్ని వ్రాయటం కోసం ప్రత్యేకంగా మా నాన్నగారినే ఎన్నుకున్నారు.

దేవుడు నాన్నగారికి ప్రత్యేక కరుణాకటాక్షాల్ని అనుగ్రహించాడు. యాభై ఎనిమిదవ పడిలో ఆయనకు దివ్యఖురాన్‌ను కంఠస్థం చేసే మహాభాగ్యాన్ని ప్రసాదించాడు.

విద్యాభ్యాసం పూర్తయినప్పటి నుంచే ఆయన దస్తూరీ పనితోబాటు తన సొంత ఊర్లో ధర్మప్రచార కార్యక్రమాల్ని కూడా నిర్వర్తించటం మొదలుపెట్టారు. అయితే గత పదిహేను ఇరవై సంవత్సరాలుగా-దైవకృపతో ఆయన ఉపాధిని కూడా లెక్కచేయకుండా పూర్తి ఏకాగ్రతతో ఈ బాధ్యతను నిర్వహిస్తున్నారు. హదీస్ పబ్లికేషన్స్ తరపున ప్రచురణ కార్యక్రమం మొదలయినప్పటి నుంచి ముసాయిదాలను పునఃపరిశీలించటం, వాటిని వ్రాయించటం, ప్రచురించటం ఆ తర్వాత వాటిని పంపిణీ చేయటం మొదలగు పనులన్నిటినీ ఆయనే నిర్వర్తిస్తున్నారు.

మహాశయులారా !

నాన్నగారు జనాబ్ హాఫిజ్ ముహమ్మద్ ఇద్రీస్ కైలానీ గారికి దేవుడు ఆరోగ్యాన్నీ, ఆయుష్షును★ ప్రసాదించాలని కోరుకోమని విన్నవించుకుంటున్నాను. దానివల్ల మనకు దైవగ్రంథ, దైవప్రవక్త ప్రవచనాల ప్రచార కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షణలో నిర్వహించే అవకాశం లభిస్తుంది. అలాగే కేవలం దైవప్రసన్నతను బడసే ఉద్దేశ్యంతో, దైవప్రవక్త

---

★ సంకలనకర్త తండ్రిగారైన హాఫిజ్ ముహమ్మద్ ఇద్రీస్ కైలానీ (రహ్మాలై) క్రీ.శ. 1992 అక్టోబర్ 13వ తేదీనాడు శాశ్వతంగా ఇహలోకాన్ని వీడిపోయారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. పాఠకులు ఆయన మన్నింపు కోసం, పరలోకంలో ఆయన అంతస్తుల పెరుగుదల కోసం దేవుణ్ణి ప్రార్థించాలని కోరుకుంటున్నాం.

teluguislam.net



ప్రవచనాల పట్ల తమకున్న ప్రేమాభిమానాల మూలంగా తమ అమూల్యమైన సమయాన్ని, శక్తి సామర్థ్యాలను, పవిత్ర సంపాదనను ఖర్చుపెట్టి తద్వారా దైవగ్రంథం, దైవప్రవక్త ప్రవచనాల ప్రాచుర్యం కోసం పాటుపడుతున్న ప్రభృతులందరి కోసం కూడా దైవాన్ని ప్రార్థించండి. దైవం వారందరికీ ఇహపరాల్లోనూ తన అనుగ్రహాలను ప్రసాదించుగాక! ప్రళయదినాన వారికి దైవప్రవక్త సిఫారసుకు నోచుకునే భాగ్యాన్ని ప్రాప్తించుగాక! (ఆమీన్).

"రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అన్‌తస్సమీవుల్ అలీం.

వతుబ్ అలైనా ఇన్నక అన్‌తత్తవ్వాబుర్రహీమ్".


ప్రభూ! మేము చేసిన ఈ సేవను స్వీకరించు. నిస్సందేహంగా నీవు అన్నీ వినేవాడవు. సర్వం తెలిసినవాడవు.

ప్రభూ! మమ్మల్ని క్షమించు. నిస్సందేహంగా పశ్చాత్తాపాన్ని అంగీకరించే వాడవు, కరుణించే వాడవు నీవే,

ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ

కింగ్ సవూద్ యూనివర్సిటీ, సౌదీ అరేబియా

ఫోన్ : 4676412 (ఆఫీసు), 4065632 (ఇల్లు)



بسم الله الرحمن الرحيم

ان الله وملئكته يصلون
على النبي يايها الذين
امنوا صلوا عليه وسلموا
تسليما (٣٣ : ٥٦)

"దేవుడు, దైవదూతలు దైవప్రవక్తకై 'దరూద్'ను పంపుతారు. విశ్వాసులారా! మీరు కూడా ఆయనకై దరూద్, సలాంలు పంపండి." (అల్ అహ్‌జాబ్:56).

teluguislam.net



اَللّٰهُمَّ

صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ

كَمَا صَلَّيْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ

اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ

اَللّٰهُمَّ

بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ

كَمَا بَارَكْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ

اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం

مَعْنَى الصَّلاَةِ عَلَى النَّبِيِّ ﷺ

# దరూద్ షరీఫ్ భావం

**1వ అంశం :**

దైవప్రవక్త (సల్లం)పై దేవుడు దరూద్ పంపిస్తాడంటే ఆయనపై తన కారుణ్యాన్ని కురిపిస్తాడని అర్థం. అదే దైవదూతలు లేక ముస్లింలు ఆయనపై దరూద్ పంపిస్తారంటే ఆయనపై దేవుని కారుణ్యా వర్షం కురవాలని ప్రార్థిస్తారని భావం.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «الْمَلاَئِكَةُ تُصَلِّي عَلَى أَحَدِكُمْ مَا دَامَ فِي مُصَلاَّهُ الَّذِي صَلَّى فِيْهِ مَا لَمْ يُحْدِثْ تَقُوْلُ اللَّهُمَّ اغْفِرْ لَهُ اللَّهُمَّ ارْحَمْهُ». رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీలో ఎవరయినా తను నమాజ్ చేసిన స్థలంలో పరిశుద్ధావస్థలో కూర్చొని ఉన్నంత వరకు (అంటే అతని వుజూ భంగం కానంత వరకు) దైవదూతలు అతనిపై దరూద్ పంపుతూ, "దేవా! ఇతన్ని మన్నించు, ఇతన్ని కరుణించు" అని ప్రార్థిస్తూ ఉంటారు. (బుఖారీ)[1]

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «إِنَّ اللهَ وَمَلاَئِكَتَهُ يُصَلُّوْنَ عَلَى مَيَامِنِ الصُّفُوْفِ». رَوَاهُ أَبُوْ دَاوُدَ (حَسَن)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు:. పంక్తుల్లో కుడివైపున వుండే వారిపై దేవుడు కారుణ్యాన్ని కురిపిస్తాడు. దైవదూతలు కూడా వారిని దేవుడు కరుణించాలని కోరుకుంటూ ఉంటారు.

(అబూదావూద్-హసన్)[2]

1) నమాజ్ ప్రకరణం

2) అల్ బానీగారి సహీహ్ సునన్ అబూదావూద్, మొదటి సంపుటి 628వ హదీసు.

teluguislam.net



# దైవప్రవక్తలందరిపై దరూద్ పంపాలి

## 2వ అంశం

దరూద్ కేవలం దైవప్రవక్తల పైనే పంపాలి

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ قَالَ: لاَ تُصَلُّوْا صَلاَةً عَلَى أَحَدٍ إِلاَّ عَلَى النَّبِيِّ وَلٰكِنْ يُدْعَى لِلْمُسْلِمِيْنَ وَالْمُسْلِمَاتِ بِالاِسْتِغْفَارِ. رَوَاهُ إِسْمَاعِيْلُ الْقَاضِيْ

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ప్రబోధనం :- దైవప్రవక్తలపై తప్ప మరెవరిపైనా దరూద్ పంపకండి. అయితే ముస్లిం స్త్రీ పురుషుల కోసం మాత్రం మన్నింపు ప్రార్థనలు చేయండి.

(దీనిని ఇస్మాయీల్ ఖాజీగారు "ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలో పేర్కొన్నారు. ఇది సహీహ్ కోవకు చెందిన హదీసు) ★

★ అల్ బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథం, 75వ హదీసు.

# దరూద్ షరీఫ్ ప్రాశస్త్యం

## 3వ అంశం :

ఒకసారి దరూద్ పఠిస్తే దేవుడు పదిసార్లు కారుణ్యాలు కురిపిస్తాడు. పది పాపాలను మన్నిస్తాడు, ఇంకా పది అంతస్తులను పెంచుతాడు.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَنْ صَلَّى عَلَيَّ صَلاَةً وَاحِدَةً صَلَّى اللهُ عَلَيْهِ عَشْرَ صَلَوَاتٍ وَحُطَّتْ عَنْهُ عَشْرُ خَطِيْئَاتٍ وَرُفِعَتْ لَهُ عَشْرُ دَرَجَاتٍ». رَوَاهُ النَّسَائِيُّ (صحيح)

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా నాపై ఒకసారి దరూద్ పఠిస్తే దేవుడు అతనిపై పదిసార్లు కారుణ్యం కురిపిస్తాడు. అతని పది పాపాలను మన్నిస్తాడు. ఇంకా అతని పది అంతస్తులను పెంచుతాడు. (నసాయి-సహీహ్)[1]

## 4వ అంశం :

అత్యధికంగా దరూద్ పఠిస్తే ప్రళయ దినాన దైవప్రవక్త (సల్లం) సాంగత్యం లభిస్తుంది.

عَنِ ابْنِ مَسْعُوْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «أَوْلَى النَّاسِ بِي يَوْمَ الْقِيَامَةِ أَكْثَرُهُمْ عَلَيَّ صَلاَةً». رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

హజ్రత్ ఇబ్నె మస్వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు నాపై అత్యధికంగా దరూద్ పఠించేవారు ప్రళయ దినాన నాకు అందరికన్నా సమీపంలో ఉంటారు. (తిర్మిజీ - సహీహ్)[2]

## 5వ అంశం :

ఎవరయినా దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠిస్తే, స్వర్గంలో ఆయనకు 'ఉన్నత స్థానం' లభించాలని కోరుకుంటే ప్రళయ దినాన వారికి దైవ ప్రవక్త (సల్లం) సిఫారసు లభిస్తుంది.

---

1) అల్‌బానీగారి సహీహ సునన నసాయి గ్రంథం, మొదటి సంపుటి 1230వ హదీసు.

2) అల్ బానీగారి మిష్కాతుల్ మసాబీహ్ గ్రంథం, మొదటి భాగం 923 వ హదీసు.

teluguislam.net



عَنْ عَبْدِاللهِ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَنْ صَلَّى عَلَيَّ أَوْ سَأَلَ لِيَ الْوَسِيلَةَ حَقَّتْ عَلَيْهِ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ». رَوَاهُ إِسْمَاعِيلُ الْقَاضِي فِي فَضْلِ الصَّلَاةِ عَلَى النَّبِيِّ ﷺ. (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్రు (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా నాపై దరూద్ పఠిస్తే, నాకు 'వసీలా' (స్వర్గంలో ఒక ఉన్నత స్థానం) లభించాలని దైవాన్ని కోరుకుంటే, ప్రళయ దినాన నేను వారి గురించి తప్పకుండా సిఫారసు చేస్తాను.

(ఇస్మాయీల్ ఖాజీగారు దీనిని 'ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి' గ్రంథంలో పేర్కొన్నారు. ఇది 'సహీహ్' కోవకు చెందిన హదీసు).*

## 6వ అంశం :

దరూద్ షరీఫ్ పాపాల మన్నింపుకు, దుఃఖవిచారాలను దూరం చేసుకోవటానికి, కష్టాలు కడగండ్ల నుండి గట్టెక్కటానికి దోహదపడుతుంది.

عَنْ أُبَيِّ بْنِ كَعْبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ يَا رَسُولَ اللهِ! إِنِّي أُكْثِرُ الصَّلَاةَ عَلَيْكَ فَكَمْ أَجْعَلُ لَكَ مِنْ صَلَاتِي؟ قَالَ: «مَا شِئْتَ». قُلْتُ: الرُّبُعَ. قَالَ: «مَا شِئْتَ فَإِنْ زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ». قُلْتُ: فَالنِّصْفَ. قَالَ: «مَا شِئْتَ فَإِنْ زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ». قُلْتُ: فَالثُّلُثَيْنِ. قَالَ: «مَا شِئْتَ فَإِنْ زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ». قُلْتُ: أَجْعَلُ لَكَ صَلَاتِي كُلَّهَا. قَالَ: «إِذًا تُكْفَى هَمَّكَ وَيُغْفَرُ لَكَ ذَنْبُكَ». رَوَاهُ التِّرْمِذِيُّ (حسن)

హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి)కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ "దైవప్రవక్తా! నేను మీపై అత్యధికంగా దరూద్ పంపుతూ ఉంటాను, వాస్తవానికి నేను నా ప్రార్థనలో ఎంతసేపు మీపై దరూద్ పఠించాలి." అని అడిగాను. అందుకాయన "నీకిష్టమయినంత సేపు" అని అన్నారు. "నా ప్రార్థనలో నాల్గో వంతు మీ దరూద్ కోసం కేటాయిస్తే సరిపోతుందా?" అని అడిగాను. "సరిపోతుంది. కాని అంతకన్నా ఎక్కువ సేపు దరూద్ పఠిస్తే అది నీకే మంచిది" అని అన్నారాయన. నేను "సగం ప్రార్థన దరూద్ కోసం కేటాయిస్తాను" అన్నాను. దానికాయన "సరే, నీ ఇష్టం.

---

★ అల్ బానీగారి 'ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి' గ్రంథం 50వ హదీసు.

కానీ అంతకన్నా ఎక్కువ సేపు దరూద్ పఠిస్తే అది నీకే మంచిది" అని అన్నారు.

నేను మళ్లీ "అయితే మూడింట రెండు వంతుల ప్రార్థన దాని కోసమే కేటాయించమంటారా?" అని అడిగాను. ఆయన(స) "నీ యిష్టం. ఇంకా ఎక్కువ సమయం దరూద్ పఠిస్తే అది నీకే మంచిది" అని అన్నారు. చివరికి నేను "మరయితే నా ప్రార్థన అంతా దరూద్ కోసమే ప్రత్యేకించుకుంటాను" అని అన్నాను. అప్పుడాయన "ఈ పద్ధతి నీ దుఃఖ విచారాలన్నిటినీ దూరం చేస్తుంది. నీ పాపాల మన్నింపుకు దోహదపడుతుంది" అని చెప్పారు. (తిర్మిజీ-హసన్)[1]

## 7వ అంశం:

దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపే వారిపై దేవుడు కారుణ్యాన్ని కురిపిస్తాడు, ఆయనపై శాంతి అవతరించాలని కోరుకునే వారిపై దేవుడు శాంతిని అవతరింపజేస్తాడు.

عَنْ عَبْدِالرَّحْمٰنِ بْنِ عَوْفٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: خَرَجَ رَسُوْلُ اللهِ ﷺ حَتّٰى دَخَلَ نَخْلاً فَسَجَدَ فَأَطَالَ السُّجُوْدَ حَتّٰى خَشِيْتُ أَنْ يَكُوْنَ اللهُ قَدْ تَوَفَّاهُ قَالَ: فَجِئْتُ أَنْظُرُ فَرَفَعَ رَأْسَهُ فَقَالَ: «مَالَكَ؟ فَذَكَرْتُ لَهُ ذٰلِكَ قَالَ: فَقَالَ: إِنَّ جِبْرِيْلَ عَلَيْهِ السَّلَامُ قَالَ لِي: أَلَا أُبَشِّرُكَ أَنَّ اللهَ عَزَّ وَجَلَّ يَقُوْلُ لَكَ مَنْ صَلّٰى عَلَيْكَ صَلَاةً صَلَّيْتُ عَلَيْهِ وَمَنْ سَلَّمَ عَلَيْكَ سَلَّمْتُ عَلَيْهِ». رَوَاهُ أَحْمَدُ (صحيح)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్(రజి) కథనం : ఒక రోజు దైవప్రవక్త (సల్లం) ఇంటి నుండి బయలుదేరి ఖర్జూరపు తోటలోకి వెళ్ళారు. అక్కడ ఆయన సజ్దా చేశారు. చాలా సేపటి వరకు అలాగే ఉండిపోయారు. ఎంతసేపటికీ సజ్దా నుండి లేవకపోవటంతో అదే స్థితిలో ఆయన ప్రాణం గాని పోయి వుంటుందేమోనని భయమేసింది నాకు! నేనాయన వైపు అలాగే చూస్తుండిపోయాను. అంతలో ఆయన తలపైకెత్తి 'ఏమయింది?' అని అడిగారు. నేను నాకు తోచింది చెప్పాను. అప్పుడాయన నాతో ఇలా అన్నారు :

"(నేను సజ్దా స్థితిలో ఉన్నప్పుడు) జిబ్రయీల్ దూత నన్ను సంబోధిస్తూ, "ఓ ముహమ్మద్! నేను మీకో శుభవార్త తెల్పనా? మీపై దరూద్ పంపిన వ్యక్తిపై తాను కారుణ్యాన్ని కురిపిస్తాననీ, మీ శాంతిని కోరేవారిపై తానూ శాంతిని అవతరింపజేస్తానని అంటున్నాడు దేవుడు" అని చెప్పారు. (అహ్మద్-సహీహ్)[2]

---

1) అల్ బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ రెండోసంపుటి 1999వ హదీసు.

2) అల్‌బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథం 7వ హదీసు.

teluguislam.net



**8వ అంశం :**

ఉదయం పదిసార్లు, సాయంత్రం పదిసార్లు దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠిస్తే, (ప్రళయ దినాన) ఆయన సిఫారసు భాగ్యం లభిస్తుంది.

عَنْ أَبِي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَنْ صَلَّى عَلَيَّ حِيْنَ يُصْبِحُ عَشْرًا وَحِيْنَ يُمْسِي عَشْرًا أَدْرَكَتْهُ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ». رَوَاهُ الطَّبَرَانِيُّ (حسن)

హజ్రత్ అబూదర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే ఉదయం పదిసార్లు, సాయంత్రం పదిసార్లు నాపై దరూద్ పఠిస్తారో, ప్రళయ దినాన వారికి నా సిఫారసు లభిస్తుంది.

(తబ్రానీ-హసన్)[1]

**9వ అంశం :**

దరూద్-ప్రార్థన స్వీకరించబడేందుకు తోడ్పడుతుంది.

عَنْ عَبْدِاللهِ بْنِ مَسْعُوْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كُنْتُ أُصَلِّي وَالنَّبِيُّ ﷺ وَأَبُوْ بَكْرٍ وَعُمَرُ رَضِيَ اللهُ عَنْهُمَا مَعَهُ، فَلَمَّا جَلَسْتُ بَدَأْتُ بِالثَّنَاءِ عَلَى اللهِ ثُمَّ الصَّلَاةِ عَلَى النَّبِيِّ ﷺ ثُمَّ دَعَوْتُ لِنَفْسِي فَقَالَ النَّبِيُّ ﷺ: «سَلْ تُعْطَهْ، سَلْ تُعْطَهْ» رَوَاهُ التِّرْمِذِيُّ (حسن)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ (రజి) కథనం : ఓ రోజు నేను నమాజ్ చేస్తుండగా దైవప్రవక్త (సల్లం), ఆయనతో పాటు అబూబక్ర్, ఉమర్ (రజి)లు కూడా (నాకు సమీపంలోనే) కూర్చొని ఉన్నారు. నేను (నమాజ్ ముగించుకొని దుఆ కోసం) కూర్చొని ముందుగా దైవాన్ని స్తుతించాను. తర్వాత దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠించి ఆ తర్వాత నా స్వయం కోసం దుఆ చేసుకున్నాను. అది విని దైవప్రవక్త (సల్లం) "(అలాగే) అల్లాహ్‌ను ప్రార్థించు, నీకు తప్పకుండా ప్రసాదించబడుతుంది. (మళ్లీ) అల్లాహ్‌ను ప్రార్థించు, నీకు తప్పకుండా ప్రసాదించటం జరుగుతుంది" అని పురికొల్పారు. (తిర్మిజీ-హసన్)[2]

---

1) అల్ బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథం. 11వ హదీసు.

2) అల్ బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 486 వ హదీసు.

## 10వ అంశం :

దరూద్ పఠించే వారిపై దేవుడు పదిసార్లు కారుణ్యాన్ని కురిపిస్తాడు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «مَنْ صَلَّى عَلَيَّ وَاحِدَةً صَلَّى اللهُ عَلَيْهِ عَشْرًا». رَوَاهُ مُسْلِمٌ.

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "ఎవరయినా నాపై ఒకసారి దరూద్ పఠిస్తే దేవుడు అతని మీద పదిసార్లు కారుణ్యాన్ని కురిపిస్తాడు. (ముస్లిం)[1]

## 11వ అంశం :

దైవప్రవక్త (సల్లం)పై ఒకసారి దరూద్ పఠించే వారిపై దేవుడు పదిసార్లు కారుణ్యాన్ని కురిపిస్తాడు. ఒకసారి దైవప్రవక్తపై శాంతిని కోరుకునే వారిపై దేవుడు పదిసార్లు శాంతిని అవతరింపజేస్తాడు.

عَنْ أَبِي طَلْحَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ، جَاءَ ذَاتَ يَوْمٍ وَالْبُشْرَى فِي وَجْهِهِ فَقُلْنَا إِنَّا لَنَرَى الْبُشْرَى فِي وَجْهِكَ فَقَالَ: «إِنَّهُ أَتَانِي الْمَلَكُ جِبْرِيْلُ فَقَالَ: يَا مُحَمَّدُ إِنَّ رَبَّكَ يَقُوْلُ أَمَا يُرْضِيْكَ ﷺ أَنَّهُ لاَ يُصَلِّي عَلَيْكَ أَحَدٌ إِلاَّ صَلَّيْتُ عَلَيْهِ عَشْرًا، وَلاَ يُسَلِّمُ عَلَيْكَ أَحَدٌ إِلاَّ سَلَّمْتُ عَلَيْهِ عَشْرًا». رَوَاهُ النَّسَائِيُّ (حسن)

హజ్రత్ అబూ తల్హా (రజి) కథనం : ఓ రోజు దైవప్రవక్త (సల్లం) మా దగ్గరికి వచ్చారు. ఆ సమయంలో ఆయన ముఖారవిందం ఆనందాతిశయంతో వెలిగిపోతూ ఉంది. అది చూసి మేము "ఈ రోజు మీ ముఖారవిందంలో సంతోషం తొణకిసలాడుతున్నట్లు కన్పిస్తుందే" అని అన్నాం. అప్పుడాయన మాకు ఇలా తెలియజేశారు.

"నా దగ్గరకు జిబ్రయీల్ దూత వచ్చి ఓ శుభవార్త చెప్పి వెళ్ళారు. దేవుడు నన్ను ఉద్దేశ్యించి, "ముహమ్మద్! ఎవరయినా మీపై ఒకసారి దరూద్ పఠిస్తే, నేనతనిపై పదిసార్లు కారుణ్యాన్ని కురిపిస్తాను. ఎవరయినా ఒకసారి మీపై శాంతి కలగాలని కోరుకుంటే నేను వారిపై పదిసార్లు శాంతిని అవతరింపజేస్తాను. ఇది మీకు సంతోషకరమే కదా! అని అడుగుతున్నాడట!" (నసాయి-హసన్)[2]

---

1) నమాజ్ ప్రకరణం.

2) అల్‌బానీగారి సహీహ్ సుననె నసాయి మొదటి సంపుటి 1216వ హదీసు.

teluguislam.net



## 12 వ అంశం :

ఒకసారి దరూద్ పఠిస్తే 'కర్మపత్రం'లో పదిపుణ్యాలు లిఖించబడతాయి.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَنْ صَلَّى عَلَيَّ مَرَّةً وَاحِدَةً كَتَبَ اللهُ لَهُ عَشْرَ حَسَنَاتٍ». رَوَاهُ إِسْمَاعِيْلُ الْقَاضِيُّ فِي فَضْلِ الصَّلَاةِ عَلَى النَّبِيِّ ﷺ. (صحيح)

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఎవరయినా నాపై ఒకసారి దరూద్ పఠిస్తే, దేవుడు అతని కర్మల పత్రంలో పదిపుణ్యాలు జమ చేస్తాడు.

(దీనిని ఇస్మాయీల్ ఖాజీ 'ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి' గ్రంథంలో పేర్కొన్నారు. ఇది సహీహ్ కోవకు చెందిన హదీసు)[1].

## 13వ అంశం :

దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠిస్తూ ఉన్నంత వరకు దైవదూతలు అలా పఠించే వారి కొరకు కారుణ్య ప్రార్థనలు చేస్తూ ఉంటారు.

عَنْ عَامِرِ بْنِ رَبِيْعَةَ عَنْ أَبِيْهِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ النَّبِيَّ ﷺ يَقُوْلُ: «مَا مِنْ عَبْدٍ يُصَلِّي عَلَيَّ إِلاَّ صَلَّتْ عَلَيْهِ الْمَلاَئِكَةُ مَا صَلَّى عَلَيَّ فَلْيُقِلَّ أَوْ لِيُكْثِرْ». رَوَاهُ إِسْمَاعِيْلُ الْقَاضِيُّ فِي فَضْلِ الصَّلَاةِ عَلَى النَّبِيِّ ﷺ. (حسن)

హజ్రత్ ఆమిర్ బిన్ రబీఆ తన తండ్రి నుండి చేసిన కథనం ప్రకారం తను దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా విన్నారు : " ఏ ముస్లిం వ్యక్తి అయినా నాపై దరూద్ పఠిస్తూ ఉన్నంత వరకు దైవదూతలు అతనిపై కారుణ్యం కురవాలని ప్రార్థిస్తూనే ఉంటారు. కనుక ఇక మీ యిష్టం. దరూద్ తక్కువగానయినా పఠించండి లేదా ఎక్కువగానయినా పఠించండి.

(దీనిని ఇస్మాయీల్ ఖాజీ ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలో పేర్కొన్నారు. ఇది 'హసన్' కోవకు చెందిన హదీసు)[2].

## 14వ అంశం :

దైవప్రవక్త (సల్లం)కు సలాం చేస్తే, ఆయన తనకు సలాం చేసే వారికి ప్రతి సలాం చేస్తారు.

---

1) అల్ బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథం 11వ హదీసు.


2) అల్ బానీగారి మిష్కాతుల్ మసాబీహ్ గ్రంథం మొదటి సంపుటి 725వ హదీసు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَا مِنْ أَحَدٍ يُسَلِّمُ عَلَيَّ إِلاَّ رَدَّ اللهُ عَلَيَّ رُوْحِي حَتَّى أَرُدَّ عَلَيْهِ السَّلَامَ». رَوَاهُ أَبُوْ دَاوُدَ (حسن)

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా నాకు సలాం చేస్తే, ఆ సమయంలో దేవుడు నా ఆత్మను (భూ లోకానికి) త్రిప్పి పంపిస్తాడు. దాంతో నేను నాకు సలాం చేసిన వారికి ప్రతి సలాం చేస్తాను. (అబూ దావూద్-హసన్)*

## గమనిక :

దరూద్ షరీఫ్ పఠనంపై లభించే పుణ్య పరిమాణం గురించి వివిధ హదీసుల్లో వివిధ రకాలుగా పేర్కొనటం జరిగింది. మొత్తానికి ఆ పుణ్యం దాన్ని పఠించేవారి చిత్తశుద్ధి, భక్తివిశ్వాసాల మీద ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలి.



* అల్ బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలోని 6వ హదీసు.

teluguislam.net



# اَهمِيَةُ الصَّلاةِ عَلَى النَّبِيِّ ﷺ

# దరూద్ షరీఫ్ ప్రాముఖ్యత

**15వ అంశం :**

తన శుభనామం విన్న తర్వాత కూడా తనపై దరూద్ పఠించని వాణ్ణి దైవప్రవక్త (సల్లం) శపించారు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «رَغِمَ أَنْفُ رَجُلٍ ذُكِرْتُ عِنْدَهُ فَلَمْ يُصَلِّ عَلَيَّ وَرَغِمَ أَنْفُ رَجُلٍ دَخَلَ عَلَيْهِ رَمَضَانُ ثُمَّ انْسَلَخَ قَبْلَ أَنْ يُغْفَرَ لَهُ، وَرَغِمَ أَنْفُ رَجُلٍ أَدْرَكَ عِنْدَهُ أَبَوَاهُ الْكِبَرَ فَلَمْ يُدْخِلَاهُ الْجَنَّةَ». رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా శపించారు: తన ముందు నా పేరు ప్రస్తావించబడినప్పటికీ నాపై దరూద్ పంపని వాడు నాశనమయిపోవు గాక! పూర్తి రమజాన్ మాసాన్ని పొందినప్పటికీ తన పాపాలను ప్రక్షాళనం చేసుకోలేకపోయినవాడు నాశనమయిపోవు గాక! తన జీవితంలో ముసలివారయిన తల్లిదండ్రుల్ని పొందినప్పటికీ వారికి సేవ చేసుకొని స్వర్గంలోకి ప్రవేశించలేకపోయినవాడు నాశనమయిపోవు గాక ! (తిర్మిజీ - సహీహ్)*

**16వ అంశం :**

దైవప్రవక్త (సల్లం) గారి శుభనామం విన్న తర్వాత ఆయనపై దరూద్ పంపనివాణ్ణి జిబ్రయీల్ (అలైహి) శపిస్తే, అందుకు దైవ ప్రవక్త (సల్లం) 'తథాస్తు' అని పలికారు.

عَنْ كَعْبِ بْنِ عُجْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «أُحْضُرُوْا الْمِنْبَرَ فَحَضَرْنَا فَلَمَّا ارْتَقَى الدَّرَجَةَ قَالَ: آمِيْنَ ثُمَّ ارْتَقَى الدَّرَجَةَ الثَّانِيَةَ فَقَالَ: آمِيْنَ، ثُمَّ ارْتَقَى الدَّرَجَةَ الثَّالِثَةَ فَقَالَ: آمِيْنَ، فَلَمَّا فَرَغَ نَزَلَ عَنِ الْمِنْبَرِ قَالَ: فَقُلْنَا لَهُ: يَا رَسُوْلَ اللهِ ﷺ لَقَدْ سَمِعْنَا مِنْكَ الْيَوْمَ شَيْئًا مَا كُنَّا نَسْمَعُهُ. قَالَ: إِنَّ

---

* అల్ బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ, మూడో సంపుటి 2810 వ హదీసు.

جِبْرِيْلَ عَرَضَ لِي فَقَالَ: بَعُدَ مَنْ أَدْرَكَ رَمَضَانَ فَلَمْ يُغْفَرْ لَهُ، فَقُلْتُ: آمِيْنَ، فَلَمَّا رَقِيْتُ الثَّانِيَةَ قَالَ: بَعُدَ مَنْ ذُكِرْتَ عِنْدَهُ فَلَمْ يُصَلِّ عَلَيْكَ. فَقُلْتُ: آمِيْنَ. فَلَمَّا رَقِيْتُ الثَّالِثَةَ قَالَ: بَعُدَ مَنْ أَدْرَكَ أَبَوَيْهِ الْكِبَرَ أَوْ أَحَدَهُمَا فَلَمْ يُدْخِلَاهُ الْجَنَّةَ. فَقُلْتُ: آمِيْنَ». رَوَاهُ الْحَاكِمُ (صحيح)

హజ్రత్ కాబ్ బిన్ ఉజ్రా (రజి) కథనం : ఒక రోజు దైవప్రవక్త (సల్లం) మింబర్ (వేదిక)ను తీసుకొచ్చి పెట్టమని ఆదేశించారు. మేము అలాగే తీసుకొచ్చి పెట్టాం. ఆయన వేదిక తొలి మెట్టు ఎక్కినప్పుడు 'ఆమీన్' అని అన్నారు. రెండోమెట్టు ఎక్కినప్పుడు 'ఆమీన్' అని అన్నారు. మూడో మెట్టు ఎక్కినప్పుడు కూడా 'ఆమీన్' అని అన్నారు.

ఉపన్యాసం ముగించి వేదిక దిగి క్రిందికి రాగానే సహచరులు ఆశ్చర్యంతో, "ఈ రోజు మీరు విచిత్రంగా ప్రవర్తించారు. (ఖుత్బా సమయంలో) మీరలా అనటం మేము ఇంతకు ముందెన్నడూ వినలేదు. (విషయం ఏమిటి దైవప్రవక్తా?!)" అని అడిగారు.

అప్పుడు దైవప్రవక్త (సల్లం) విషయాన్ని వివరిస్తూ "జిబ్రయీల్ (అలైహి) వచ్చి "రమజాన్ మాసం పొందినప్పటికీ తన పాపాలను ప్రక్షాళనం చేయించుకోలేక పోయినవాడు నాశనమవుగాక!" అని శపించారు. నేనందుకు "ఆమీన్" అని అన్నాను. ఆ తర్వాత నేను రెండో మెట్టు ఎక్కుతున్నప్పుడు జిబ్రయీల్ 'తన ముందు మీ శుభనామం ప్రస్తావనకు వచ్చినప్పటికీ మీపై దరూద్ పంపనివాడు నాశనమయిపోవుగాక!' అని శపించారు. నేనందుకు "ఆమీన్" అని పలికాను. మూడో మెట్టు ఎక్కుతున్నప్పుడు జిబ్రయీల్, "ముసలి వారయిన తల్లిదండ్రుల్ని లేక వారిరువురిలో ఏ ఒక్కరినయినా పొంది వారికి సేవలు చేసుకొని స్వర్గాన్ని పొందలేకపోయినవాడు నాశనమవుగాక!" అని శపించారు. నేనందుకు కూడా 'ఆమీన్' అని అన్నాను" అని చెప్పారు.

(హాకిమ్ - సహీహ్)★

## 17వ అంశం: దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపనివాడు మహా పిసినిగొట్టు

హజ్రత్ అలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు:

عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «الْبَخِيلُ الَّذِي مَنْ ذُكِرْتُ عِنْدَهُ فَلَمْ يُصَلِّ عَلَيَّ». رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

---

★ అల్ బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథం 19 హదీసు.

teluguislam.net



తన ముందు నా పేరు ప్రస్తావించబడినప్పటికీ నాపై దరూద్ పఠించనివాడు 'పిసినిగొట్టు.' (తిర్మిజీ-సహీహ్)[1]

హజ్రత్ అబూ జర్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా

عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «إِنَّ أَبْخَلَ النَّاسِ مَنْ ذُكِرْتُ عِنْدَهُ فَلَمْ يُصَلِّ عَلَيَّ». رَوَاهُ إِسْمَاعِيْلُ الْقَاضِي فِي فَضْلِ الصَّلَاةِ عَلَى النَّبِيِّ ﷺ. (صحيح)

ప్రవచించారు : తన ముందు నా పేరు ప్రస్తావించబడినప్పటికీ నాపై దరూద్ పఠించనివాడు ప్రజలందరిలోకెల్లా మహా పిసినిగొట్టు.

(ఖాజీ ఇస్మాయీల్ దీనిని ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలో పేర్కొన్నారు. ఇది సహీహ్ కోవకు చెందిన హదీసు).[2]

## 18వ అంశం :

దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపకుండా ఉండటం ప్రళయ దినాన దుఃఖదాయకంగా పరిణమిస్తుంది.

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَا قَعَدَ قَوْمٌ مَقْعَدًا لَمْ يَذْكُرُوْا فِيْهِ اللهَ عَزَّ وَجَلَّ وَيُصَلُّوْا عَلَى النَّبِيِّ إِلاَّ كَانَ عَلَيْهِمْ حَسْرَةً يَوْمَ الْقِيَامَةِ وَإِنْ دَخَلُوْا الْجَنَّةَ لِلثَّوَابِ». رَوَاهُ أَحْمَدُ وَابْنُ حِبَّانَ وَالْحَاكِمُ وَالْخَطِيْبُ. (صحيح)

ప్రవచించారు: కొంతమంది ఒకచోట సమావేశమై ఆ సమావేశంలో దేవుణ్ణి జ్ఞాపకం చేసుకోకపోతే, దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపకపోతే ప్రళయదినాన ఆ సమావేశం వారి పాలిట దుఃఖదాయకంగా (తలవంపుగా) పరిణమిస్తుంది. వారు సత్కార్యాల ఆధారంగా స్వర్గంలో ప్రవేశించేవారయినా సరే;

(అహ్మద్, ఇబ్నె హిబ్బాన్, హాకిమ్, ఖతీబ్ - సహీహ్)[3]

## 19వ అంశం :

*దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠించకపోతే స్వర్గాన్ని కోల్పోయే ప్రమాదముంది!*

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా

1) అల్ బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ మూడో సంపుటి 2811వ హదీసు.
2) అల్ బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథం 37వ హదీసు.
3) అల్‌బానీగారి సిల్‌సిలతుల్ అహాదీసుస్సహీహా 'మొదటి సంపుటి 76వ హదీసు.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «مَنْ نَسِيَ الصَّلَاةَ عَلَيَّ خطِىءَ طَرِيْقَ الْجَنَّةِ». رَوَاهُ ابْنُ مَاجَةَ (صحيح)

ప్రవచించారు : నాపై దరూద్ పంపటం మరిచిపోయినవాడు స్వర్గమార్గం తప్పిపోతాడు. (ఇబ్నెమాజా-సహీహ్)[1]

## 20వ అంశం :

ప్రార్థన కన్నా ముందు దరూద్ పఠించకపోతే
ఆ ప్రార్థన అంగీకరించబడదు.

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు :

عَنْ أنس رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «كُلُّ دُعَاءٍ مَحْجُوْبٌ حَتَّى يُصَلِّيَ عَلَى النَّبِيِّ ﷺ». رَوَاهُ الطَّبَرَانِيُّ (حسن)

దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠించనంతవరకు ఏ ప్రార్థనా స్వీకృతిని పొందజాలదు. (తబ్రానీ-హసన్)[2]



1) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 740వ హదీసు.
2) అల్‌బానీగారి సిల్‌సిలతుల్ అహాదీసుస్సహీహా ఐదో సంపుటి 2035వ హదీసు.

teluguislam.net



الصَّلَاةُ الْمَسْنُوْنَةُ عَلَى النَّبِيِّ ﷺ

# మస్నూన్ దరూద్ వాక్యాలు

**21వ అంశం :**

దైవప్రవక్త (సల్లం) ద్వారా రుజువయిన దరూద్ వచనాలు ఈ క్రింది హదీసుల్లో పేర్కొనబడ్డాయి.

(١) عَنْ أَبِي حُمَيْدِ السَّاعِدِي رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُمْ قَالُوْا: يَا رَسُوْلَ اللهِ ﷺ كَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ فَقَالَ رَسُوْلُ اللهِ ﷺ: «قُوْلُوْا: اَللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَأَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ كَمَا صَلَّيْتَ عَلَى آلِ إِبْرَاهِيْمَ وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَأَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ كَمَا بَارَكْتَ عَلَى آلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ». رَوَاهُ الْبُخَارِيُّ.

1) హజ్రత్ అబూ హుమైద్ అస్సాయిదీ (రజి) కథనం ప్రకారం తామొకసారి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, 'దైవప్రవక్తా! మేము మీపై ఏ విధంగా దరూద్ పఠించాలి?' అని అడిగారు. దానికాయన ఈ విధంగా పలకమని చెప్పారు.

"అల్లాహుమ్మ! సల్లి అలా ముహమ్మదిన్ వ అజ్‌వాజిహీ వ జుర్రియ్యతిహీ కమాసల్లైత అలా ఆలి ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్ వ అజ్‌వాజిహీ వ జుర్రియ్యతిహీ కమా బారక్‌త అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుం మ్మజీద్".

దేవా! ఏ విధంగానయితే నీవు ఇబ్రాహీమ్ పరివారంపై కరుణా కటాక్షాలను అవతరింపజేశావో అదే విధంగా ముహమ్మద్‌పై, ఆయన సతీమణులపై, ఆయన సంతానంపై కూడా కరుణాకటాక్షాలను అవతరింపజెయ్యి. ఏ విధంగానయితే నీవు ఇబ్రాహీమ్ పరివారంపై శుభాలను కురిపించావో అదేవిధంగా ముహమ్మద్‌పై, ఆయన సతీమణులపై, ఆయన సంతానంపై కూడా శుభాలను కురిపించు. నిస్సందేహంగా నీవు ఎంతో గౌరవనీయుడవు. స్వయంగా స్తుతిపాత్రుడవు. (బుఖారీ)*

عَنْ عَبْدِالرَّحْمٰنِ بْنِ أَبِي لَيْلَى رَضِيَ اللهُ عَنْهُ قَالَ: لَقِيَنِي كَعْبُ بْنُ عُجْرَةَ رَضِيَ اللهُ عَنْهُ فَقَالَ: أَلَا أُهْدِي لَكَ هَدِيَّةً سَمِعْتُهَا مِنَ النَّبِيِّ ﷺ؟ فَقُلْتُ بَلَى فَأَهْدِهَا لِي! فَقَالَ: سَأَلْنَا رَسُوْلَ اللهِ ﷺ فَقُلْنَا يَا رَسُوْلَ اللهِ كَيْفَ الصَّلَاةُ

★ దైవ ప్రవక్తల ప్రకరణం

عَلَيْكُمْ أَهْلِ الْبَيْتِ فَإِنَّ اللهَ قَدْ عَلَّمَنَا كَيْفَ نُسَلِّمُ عَلَيْكَ؟ قَالَ: «قُوْلُوْا: اللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيْمَ وَعَلَى آلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ، اللّٰهُمَّ بَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيْمَ وَعَلَى آلِ إِبْرَاهِيْمَ إِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ». رَوَاهُ الْبُخَارِيُّ.

2) హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూలైలా (రజి) కథనం : ఓ రోజు కాబ్ బిన్ ఉజ్రా నన్ను కలిసినప్పుడు, "నేను దైవప్రవక్త (సల్లం) నుండి విన్న విషయాన్ని నీకు కానుకగా ఇచ్చుకోనా?" అని అడిగారు. అందుకు నేను "తప్పకుండా ఇవ్వండి!" అని అన్నాను.

అప్పుడు కాబ్ బిన్ ఉజ్రా ఇలా తెలియజేశారు : దైవప్రవక్త అనుచరులు ఒకసారి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి, "దైవప్రవక్తా! మీపై సలాం పంపాలంటే ఏమని పలకాలో దేవుడు మాకు తెలియజేశాడు. కాని మీపై దరూద్ పంపాలంటే ఏమని పలకాలి?" అని అడిగారు. అందుకాయన వారికి ఈ విధంగా పలకమని చెప్పారు:

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్
కమాసల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక
హమీదుం మ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా
ఆలి ముహమ్మదిన్ కమా బారక్‌త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి
ఇబ్రాహీమ ఇన్నక హమీదుం మ్మజీద్.

దేవా! నీవు ఇబ్రాహీమ్‌ను, ఆయన కుటుంబం వారిని కరుణించినట్లుగానే, ముహమ్మద్ (సల్లం)ను, ఆయన కుటుంబం వారిని కూడా కరుణించు. నీవు స్తోత్రానికి అర్హుడవు, ఘనత కలవాడవు. దేవా! ఇబ్రాహీమ్‌పై, ఆయన కుటుంబం వారిపై శుభాలు కురిపించినట్లుగానే ముహమ్మద్ (సల్లం)పై, ఆయన కుటుంబం వారిపై కూడా శుభాలు కురిపించు. నిస్సందేహంగా నీవు స్తుతింపదగినవాడవు. మహా ఘనుడవు. (బుఖారీ)★

(٣) عَنْ عُقْبَةَ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عَنْهُ أَتَى رَسُوْلَ اللهِ ﷺ رَجُلٌ حَتَّى جَلَسَ بَيْنَ يَدَيْهِ، فَقَالَ: يَا رَسُوْلَ اللهِ ﷺ أَمَّا السَّلَامُ عَلَيْكَ فَقَدْ عَرَفْنَاهُ، وَأَمَّا الصَّلَاةُ فَأَخْبِرْنَا بِهَا كَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ فَصَمَتَ رَسُوْلُ اللهِ ﷺ حَتَّى وَدَدْنَا أَنَّ الرَّجُلَ الَّذِي سَأَلَهُ لَمْ يَسْأَلْهُ. ثُمَّ قَالَ: «إِذَا صَلَّيْتُمْ عَلَيَّ فَقُوْلُوْا: اللّٰهُمَّ صَلِّ عَلَى

★ దైవ ప్రవక్తల ప్రకరణం

teluguislam.net



مُحَمَّدٍ النَّبِيِّ الأُمِّيِ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى إبْرَاهِيمَ وَعَلَى آلِ إبْرَاهِيمَ وَبَارِكْ عَلَى مُحَمَّدٍ النَّبِيِّ الأُمِّيِ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إبْرَاهِيمَ وَعَلَى آلِ إبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ». رَوَاهُ إِسْمَاعِيلُ الْقَاضِي فِي فَضْلِ الصَّلاةِ عَلَى النَّبِيِّ ﷺ. (حسن)

3) హజ్రత్ ఉఖ్బా బిన్ అమ్ర్ (రజి) కథనం: ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వచ్చి ఆయన ముందు కూర్చున్నాడు. ఆ తర్వాత, "దైవప్రవక్తా! మీపై సలామ్ ఎలా పంపాలో అర్థమయింది. కాని దరూద్ ఎలా పంపాలో తెలియదు. కనుక మీపై దరూద్ ఎలా పంపాలో కాస్త చెబుతారా?" అని విన్నవించుకున్నాడు.

అది విని దైవప్రవక్త (సల్లం) కాసేపు మౌనం వహించారు. ఆయన మౌనం చూడగానే వచ్చిన వ్యక్తి ఆ విషయం అడగకపోతే బాగుండుననిపించింది మాకు! కాసేపటి మౌనం తర్వాత దైవప్రవక్త (సల్లం) "మీరు నాపై దరూద్ పంపదలచుకుంటే ఈ విధంగా ప్రార్థించండి" అని అన్నారు.

> "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదినిన్నబియ్యిల్ ఉమ్మియ్యి వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదినిన్నబియ్యిల్ ఉమ్మియ్యి వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుం మ్మజీద్."

అల్లాహ్ నీవు ఇబ్రాహీమ్‌పై, ఆయన పరివారంపై కారుణ్యాన్ని కురిపించినట్లుగానే నిరక్షరాసి అయిన దైవప్రవక్త ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా కారుణ్యాన్ని కురిపించు. నీవు ఇబ్రాహీమ్‌పై ఆయన పరివారంపై శుభాలను అవతరింప జేసినట్లుగానే నిరక్షరాసి అయిన దైవప్రవక్త ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా శుభాలను అవతరింపజెయ్యి. నిస్సందేహంగా నీవు స్వయంగా స్తుతిపాత్రుడవు. ఘనత కలవాడవు. (ఇస్మాయిల్ ఖాజీ దీనిని ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి " గ్రంథంలో పేర్కొన్నారు. ఇది హసన్ కోవకు చెందిన హదీసు.★

(٤) عَنْ أَبِي مَسْعُودٍ الأَنْصَارِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ قَالَ: أَتَانَا رَسُولُ اللهِ ﷺ فِي مَجْلِسِ سَعْدِ بْنِ عُبَادَةَ رَضِيَ اللهُ عَنْهُ فَقَالَ لَهُ بَشِيرُ بْنُ سَعْدٍ: أَمَرَنَا اللهُ عَزَّ وَجَلَّ أَنْ نُصَلِّيَ عَلَيْكَ يَا رَسُولَ اللهِ ﷺ فَكَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ فَسَكَتَ رَسُولُ اللهِ ﷺ حَتَّى تَمَنَّيْنَا أَنَّهُ لَمْ يَسْأَلْهُ ثُمَّ قَالَ: «قُولُوا: اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى آلِ إبْرَاهِيمَ وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى آلِ إبْرَاهِيمَ فِي الْعَالَمِينَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ وَالسَّلامُ كَمَا عَلِمْتُمْ». رَوَاهُ مُسْلِمٌ.

---

★ అల్ బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలోని 59వ హదీసు.

4) హజ్రత్ అబూ మస్‌వూద్ అన్సారీ (రజి) కథనం: ఓ రోజు దైవప్రవక్త (సల్లం) సాద్ బిన్ ఉబాదా (రజి) ఇంటికి వెళ్ళారు. అక్కడ బషీర్ బిన్ సాద్ (రజి) ఆయన్ని ఉద్దేశ్యించి, "దైవప్రవక్తా! దేవుడు మమ్మల్ని మీపై దరూద్ పంపమని ఆదేశిస్తున్నాడు. అయితే మేము మీపై ఏమని దరూద్ పంపాలి?" అని అడిగారు.

ఆ మాటవిని దైవప్రవక్త (సల్లం) మౌనం వహించారు. ఆయన మౌనం వహించటం చూసి ఈ మనిషి ఆయన్ని ఈ విషయం అడిగి (ఇబ్బంది పెట్టకపోతే) బాగుండుననిపించింది మాకు! కాసేపు మౌనం వహించిన మీదట దైవప్రవక్త (సల్లం) "ఈ విధంగా పఠించండి" అని ఆదేశించారు.

> "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఆలి ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్‌త అలా ఆలి ఇబ్రాహీమ ఫిల్ ఆలమీన ఇన్నక హమీదుం మ్మజీద్."

అల్లాహ్! సర్వలోకాలలో ఇబ్రాహీమ్ పరివారాన్ని కరుణించినట్లుగానే ముహమ్మద్‌ను, ఆయన పరివారాన్ని కూడా కరుణించు. నీవు ఇబ్రాహీమ్ పరివారంపై శుభాలు కురిపించినట్లుగానే ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా శుభాలను కురిపించు. నిస్సందేహంగా నీవు స్వయంగా స్తుతిపాత్రుడవు, ఎంతో ఘనత కలవాడవు.

ఆ తర్వాత ఆయన "ఇకపోతే సలామ్ ఎలా పఠించాలో మీకు తెలుసు" అని అన్నారు. (ముస్లిం)★

(٥) عَنْ أَبِي سَعِيْدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْنَا يَا رَسُوْلَ اللهِ ﷺ هٰذَا التَّسْلِيْمُ فَكَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ قَالَ: «قُوْلُوْا: اَللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ عَبْدِكَ وَرَسُوْلِكَ كَمَا صَلَّيْتَ عَلَى آلِ إِبْرَاهِيْمَ وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيْمَ». رَوَاهُ الْبُخَارِيُّ.

5) హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: మేమొకసారి దైవప్రవక్త (సల్లం)ను ఉద్దేశ్యించి "దైవప్రవక్తా! మీపై సలాం ఎలా పంపాలో తెలుసు గాని మీపై దరూద్ ఎలా పంపాలో చెబుతారా?" అని విన్నవించుకున్నాం. అందుకాయన ఈ విధంగా పఠించమని ఉపదేశించారు:

> "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ అబ్దిక వ రసూలిక కమా సల్లైత అలా ఆలి ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్‌త అలా ఇబ్రాహీమ".

అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ పరివారాన్ని కరుణించినట్లుగానే నీ దాసుడు మరియు

---

★ నమాజ్ ప్రకరణం.

teluguislam.net



ప్రవక్త అయిన ముహమ్మద్‌ను కూడా కరుణించు. నీవు ఇబ్రాహీమ్‌పై శుభాలను కురిపించినట్లుగానే ముహమ్మద్ పై, ఆయన పరివారంపై కూడా కురిపించు.

(బుఖారీ)[1]

⑥ عَنْ عَبْدِالرَّحْمٰنِ ابْنِ أَبِي لَيْلَى قَالَ: لَقِيَنِي كَعْبُ بْنُ عُجْرَةَ فَقَالَ: أَلاَ أُهْدِي لَكَ هَدِيَّةً؟ خَرَجَ عَلَيْنَارسول الله فَقُلْنَا قَدْ عَرَفْنَا كَيْفَ نُسَلِّمُ عَلَيْكَ فَكَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ قَالَ: «**قُولُوا: اللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ، اللّٰهُمَّ بَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ**». رَوَاهُ مُسْلِمٌ.

6) హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ లైలా (రజి) కథనం: ఒకరోజు కాబ్ బిన్ ఉజ్రా (రజి) నన్ను కలుసుకొని ఇలా అన్నారు: నేను నీకొక కానుక ఇవ్వనా? ఓసారి దైవప్రవక్త (సల్లం) మా దగ్గరికి వచ్చారు. అప్పుడు మేమాయన్ని, "దైవప్రవక్తా! మీపై సలాం పంపే పద్ధతయితే తెలుసు. అయితే మీపై దరూద్ ఎలా పంపాలో కాస్త చెబుతారా?" అని విన్నవించుకున్నాం. అందుకాయన ఈ విధంగా పఠించమని చెప్పారు.

> "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుం మ్మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుం మ్మజీద్."

అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ పరివారాన్ని కరుణించినట్లుగానే ముహమ్మద్‌ను, ఆయన పరివారాన్ని కూడా కరుణించు. నిస్సందేహంగా నీవు స్తుతిపాత్రుడవు, ఘనత కలవాడవు. దేవా! నీవు ఇబ్రాహీమ్ పరివారంపై శుభాల్ని కురిపించినట్లుగానే ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా శుభాలను కురిపించు. నిస్సందేహంగా నీవు స్తుతిపాత్రుడవు, ఘనత కలవాడవు.

(ముస్లిం)[2]

⑦ عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْنَا يَا رَسُولَ اللهِ ﷺ السَّلاَمُ عَلَيْكَ قَدْ عَرَفْنَاهُ فَكَيْفَ الصَّلاَةُ عَلَيْكَ؟ قَالَ: «**قُولُوا: اللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ عَبْدِكَ وَرَسُولِكَ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيمَ وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَآلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيمَ**». رَوَاهُ النَّسَائِيُّ (صحيح)

---

1) నమాజ్ ప్రకరణం, 2) వ్యాఖ్యానాల ప్రకరణం

7) హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: మేమొకసారి (దైవప్రవక్త సన్నిధికి వెళ్ళి) "దైవప్రవక్తా! మీపై సలాం పంపే విధానమయితే తెలుసు. కాని మీపై దరూద్ ఎలా పంపాలి"? అని అడిగాం. అందుకాయన ఈ విధంగా పఠించమని చెప్పారు:

"అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ అబ్దిక వ రసూలిక కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్‌త అలా ఇబ్రాహీమ్".

అల్లాహ్! నీవు ఏ విధంగానయితే ఇబ్రాహీమ్‌ను కరుణించావో అదేవిధంగా నీ దాసుడు, ప్రవక్త అయిన ముహమ్మద్‌ను కూడా కరుణించు. ఏ విధంగానయితే నీవు ఇబ్రాహీమ్‌పై శుభాల్ని కురిపించావో అదే విధంగా ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా శుభాల్ని కురిపించు. (నసాయి-సహీహ్)[1]

٨ عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ قَالَ: قُلْنَا يَا رَسُولَ اللهِ ﷺ هٰذَا السَّلَامُ عَلَيْكَ قَدْ عَرَفْنَاهُ فَكَيْفَ الصَّلَاةُ؟ قَالَ: «قُولُوا: اللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ عَبْدِكَ وَرَسُولِكَ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيمَ وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيمَ». رَوَاهُ ابْنُ مَاجَةَ (صحيح)

8)హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: మేమొకసారి (దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి) "దైవప్రవక్తా! మీపై సలాం పంపే విధానమయితే తెలుసు. అయితే మీపై దరూద్ పంపాలంటే ఏమని పలకాలి" అని అడిగాం. అందుకాయన ఈ విధంగా పఠించమని చెప్పారు.

"అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ అబ్దిక వ రసూలిక కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్‌త అలా ఇబ్రాహీమ".

అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్‌ను కరుణించినట్లుగానే నీ దాసుడు, నీ ప్రవక్త అయిన ముహమ్మద్‌ను కూడా కరుణించు. నీవు ఇబ్రాహీమ్‌పై శుభాల్ని కురిపించినట్లుగానే ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా శుభాల్ని కురిపించు. (ఇబ్నెమాజా-సహీహ్)[2]

1) అల్‌బానీగారి సహీహ్ సుననె నసాయి మొదటి సంపుటి 1226 వ హదీసు.
2) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 736వ హదీసు.

teluguislam.net



(٩) عَنْ أَبِي حُمَيْدٍ السَّاعِدِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُمْ قَالُوا: يَا رَسُولَ اللهِ ﷺ أُمِرْنَا بِالصَّلَاةِ عَلَيْكَ فَكَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ فَقَالَ: «قُولُوا: اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَأَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيمَ وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَأَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ كَمَا بَارَكْتَ عَلَى آلِ إِبْرَاهِيمَ فِي الْعَالَمِينَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ».
رَوَاهُ ابْنُ مَاجَةَ. (صحيح)

9) హజ్రత్ అబూ హుమైద్ అస్సాయిదీ (రజి) కథనం ప్రకారం తామొకసారి (దైవప్రవక్త (సల్లం) సన్నిధికి వెళ్ళి), "మీపై దరూద్ పంపమని మమ్మల్ని ఆదేశించబడింది. మరి మీపై ఏమని దరూద్ పంపాలి?" అని అడిగాం. అందుకాయన ఈ విధంగా పఠిస్తూ ఉండమని చెప్పారు:

"అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అజ్వాజిహీ వ జుర్రియ్యతిహీ
కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్ వ అజ్వాజిహీ
వ జుర్రియ్యతిహీ కమా బారక్త అలా ఆలి ఇబ్రాహీమ ఫిల్ ఆలమీన।
ఇన్నక హమీదుం మ్మజీద్".

అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్‌ను కరుణించినట్లుగానే ముహమ్మద్‌ను, ఆయన సతీమణులను, ఆయన సంతానాన్ని కూడా కరుణించు. నీవు సర్వలోకాలలో ఇబ్రాహీమ్ సంతానంపై శుభాల్ని కురిపించినట్లుగానే ముహమ్మద్‌పై, ఆయన సతీమణులపై, ఆయన సంతానంపై కూడా శుభాల్ని కురిపించు. నిస్సందేహంగా నీవు స్తుతిపాత్రుడవు. ఘనత కలవాడవు. (ఇబ్నెమాజా-సహీహ్)[1]

(١٠) عَنْ زَيْدِ بْنِ خَارِجَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أَنَا سَأَلْتُ رَسُولَ اللهِ ﷺ فَقَالَ: «صَلُّوا عَلَيَّ وَاجْتَهِدُوا فِي الدُّعَاءِ وَقُولُوا: اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ». رَوَاهُ النَّسَائِيُّ. (صحيح)

10) హజ్రత్ జైద్ బిన్ ఖారిజా (రజి) కథనం: నేను దైవప్రవక్త (సల్లం) ను (దరూద్ గురించి) అడిగాను. అందుకాయన దరూద్ గురించి ఈ విధంగా వివరించారు.

"నాపై దరూద్ పంపండి. మీ దుఆల్లో దీన్ని అనివార్యంగా చేసుకోండి. ఇలా అనండి: అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మద్ వ అలా ఆలి ముహమ్మద్" (దేవా! ముహమ్మద్‌ను, ముహమ్మద్ పరివారాన్ని కరుణించు). (నసాయి-సహీహ్)[2]

---

1) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 738వ హదీసు.
2) అల్‌బానీగారి సహీహ్ సుననె నసాయి మొదటి సంపుటి 1225 వ హదీసు.

(11) عَنْ مُوسَى بْنِ طَلْحَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: أَخْبَرَنِي زَيْدُ بْنُ خَارِجَةَ قَالَ: قُلْتُ يَا رَسُولَ اللهِ ﷺ قَدْ عَلِمْنَا كَيْفَ نُسَلِّمُ عَلَيْكَ فَكَيْفَ نُصَلِّي عَلَيْكَ؟ قَالَ: «صَلُّوا عَلَيَّ وَقُولُوا: اللَّهُمَّ بَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيمَ وَآلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ». رَوَاهُ أَحْمَدُ (صَحِيحٌ)

11) హజ్రత్ మూసా బిన్ తల్హా (రజి) కథనం ప్రకారం జైద్ బిన్ ఖారిజా (రజి) తనకు ఈ విధంగా తెలియజేశారు: నేను దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! మాకు మీపై సలాం ఎలా పంపాలో" తెలుసు. కాని మీపై దరూద్ ఎలా పంపాలో?" అని అడిగాను. అందుకాయన ఈ వచనాల ద్వారా తనపై దరూద్ పంపమని ఉపదేశించారు.

"అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ ఆలా అలి ముహమ్మదిన్ కమా బారక్త ఆలా ఇబ్రాహీమ వ అలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుం మ్మజీద్."

అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్‌పై, ఆయన పరివారంపై ఏ విధంగా శుభాలు కురిపించావో అదే విధంగా ముహమ్మద్‌పై, ఆయన పరివారంపై కూడా శుభాలు కురిపించు. నిస్సందేహంగా నీవు స్తుతిపాత్రుడవు. ఘనత కలవాడవు.

(అహ్మద్-సహీహ్)[1]

## 22వ అంశం:

దైవప్రవక్త (సల్లం)పై సలాం పంపేందుకు మస్నూన్ వచనాలు ఇవి:

عَنْ عَبْدِاللهِ بْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: الْتَفَتَ إِلَيْنَا رَسُولُ اللهِ ﷺ فَقَالَ: «إِنَّ اللهَ هُوَ السَّلَامُ، فَإِذَا صَلَّى أَحَدُكُمْ فَلْيَقُلْ: التَّحِيَّاتُ لِلّٰهِ وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ السَّلَامُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ، السَّلَامُ عَلَيْنَا وَعَلَى عِبَادِ اللهِ الصَّالِحِينَ، فَإِنَّكُمْ إِذَا قُلْتُمُوهَا أَصَابَتْ كُلَّ عَبْدٍ صَالِحٍ فِي السَّمَاءِ وَالْأَرْضِ، أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ». رَوَاهُ الْبُخَارِيُّ.

---

1) అల్‌బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలోని 68వ హదీసు.

teluguislam.net



హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (రజి) కథనం: ఓ రోజు దైవప్రవక్త (సల్లం) మా వైపుకు తిరిగి ఇలా అన్నారు.

"అల్లాహ్ యే శాంతి. కనుక మీరు నమాజ్ చేసినప్పుడు ఇలా అనాలి : అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ, అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లాహిస్సాలిహీన్".

(నోటిపరమైన, దేహపరమయిన, సంపదపరమయిన ఆరాధనలన్నీ అల్లాహ్ కే చెందుతాయి. ఓ ప్రవక్తా! మీపై దేవుని శాంతి కల్గుగాక! ఆయన కరుణాకటాక్షాలు, శుభాలు కురియుగాక! మాపై, సదాచార సంపన్నులయిన దేవుని దాసులందరిపై శాంతి కల్గుగాక!)


మీరు అలా అనగానే భూమ్యాకాశాలలో ఉన్న సదాచార సంపన్నులయిన దాసులందరికీ ఈ వాక్యాలు చేరుకుంటాయి.

"అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ".

అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యదేవుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ఇంకా ముహమ్మద్ (సల్లం) ఆయన దాసులు మరియు ఆయన ప్రవక్త అని కూడా నేను సాక్ష్యమిస్తున్నాను. (బుఖారీ)*

## 23వ అంశం:

దరూదె తన్జైనా, దరూదె ముఖద్దస్, దరూదె తాజ్, దరూదె లిఖీ, దరూదె అక్బర్ (నాల్గుభాగాలు) ఇవన్నీ గైర్ మస్నూన (సంప్రదాయ విరుద్ధమయిన) దరూద్ లు.



* నమాజ్ ప్రకరణం

مَوَاطِنُ الصَّلاَةِ عَلَى النَّبِيِّ ﷺ

# దరూద్ షరీఫ్ పఠించే సందర్భాలు

## 24వ అంశం:

నమాజ్ ముగించే ముందు దరూద్ పఠించటం మసూన్

عَنْ فضالة بْنِ عُبَيْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعَ النَّبِيُّ ﷺ رَجُلاً يَدْعُو فِي صَلاَتِهِ فَلَمْ يُصَلِّ عَلَى النَّبِيِّ ﷺ. فَقَالَ النَّبِيُّ ﷺ: «عَجِلَ هٰذَا ثُمَّ دَعَاهُ فَقَالَ لَهُ أَوْ لِغَيْرِهِ إِذَا صَلَّى أَحَدُكُمْ فَلْيَبْدَأْ بِتَحْمِيدِ اللهِ وَالثَّنَاءِ عَلَيْهِ ثُمَّ لِيُصَلِّ عَلَى النَّبِيِّ ﷺ ثُمَّ لِيَدْعُ بَعْدُ مَا شَاءَ». رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

హజ్రత్ ఫజాలా బిన్ ఉబైద్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) ఒక వ్యక్తి నమాజ్‌లో దరూద్ పఠించకుండా దుఆ చేస్తుండగా చూసి 'ఇతను తొందరపడ్డాడు' అని అన్నారు. ఆ తర్వాత అతణ్ణి దగ్గరకు పిలిచి అతన్నో లేక మరో వ్యక్తినో ఉద్దేశ్యించి, "మీలో ఎవరయినా నమాజ్ చేసేటప్పుడు దైవస్తోత్రంతో ప్రారంభించాలి. ఆ తర్వాత (తషహ్హుద్‌లో కూర్చున్నప్పుడు) దైవప్రవక్తపై దరూద్ పఠించాలి. దాని తర్వాత తమకు ఇష్టమొచ్చింది ప్రార్థించుకోవాలి" అని చెప్పారు. (తిర్మిజీ-సహీహ్)*

## 25వ అంశం:

జనాజా నమాజ్‌లో రెండో తక్బీర్ తర్వాత దరూద్ పఠించటం మసూన్

عَنْ أَبِي أُمَامَةَ بْنِ سَهْلٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ أَخْبَرَهُ رَجُلٌ مِنْ أَصْحَابِ النَّبِيِّ ﷺ أَنَّ السُّنَّةَ فِي الصَّلاَةِ عَلَى الْجَنَازَةِ أَنْ يُكَبِّرَ الإِمَامُ ثُمَّ يَقْرَأُ بِفَاتِحَةِ الْكِتَابِ بَعْدَ التَّكْبِيرَةِ الأُولَى سِرًّا فِي نَفْسِهِ ثُمَّ يُصَلِّي عَلَى النَّبِيِّ ﷺ وَيُخْلِصُ الدُّعَاءَ لِلْجَنَازَةِ فِي التَّكْبِيرَاتِ وَلاَ يَقْرَأُ فِي شَيْءٍ مِنْهُنَّ ثُمَّ يُسَلِّمُ سِرًّا فِي نَفْسِهِ. رَوَاهُ الشَّافِعِيُّ.

హజ్రత్ అబూ ఉమామా బిన్ సహ్ల్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) అనుచరుల్లో ఒకాయన తనకు ఈ విషయం తెలిపారు. జనాజా నమాజ్‌లో ఇమామ్

---

★ అల్‌బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ మూడో సంపుటి 2767 వ హదీసు.

teluguislam.net



మొదటి తక్బీర్ తర్వాత మెల్లిగా ఫాతిహా సూరా పఠించటం, (రెండో తక్బీర్ తర్వాత) దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠించటం, (మూడో తక్బీర్ తర్వాత) మృతుని కోసం చిత్తశుద్ధితో ప్రార్థించటం, ఈ తక్బీరుల్లో ఖురాన్ పారాయణం చేయకుండా ఉండటం, (నాల్గో తక్బీర్ తర్వాత) మెడ త్రిప్పుతూ మెల్లిగా సలాం చేయటం సున్నత్ (సంప్రదాయం). (షాఫయీ)[1]

## 26వ అంశం:

### అజాన్ విన్న తర్వాత 'దుఆ' చేసే ముందు దరూద్ పఠించటం మసూన్

عَنْ عَبْدِاللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّهُ سَمِعَ النَّبِيَّ ﷺ يَقُولُ: «إِذَا سَمِعْتُمُ الْمُؤَذِّنَ فَقُولُوا مِثْلَ مَا يَقُولُ ثُمَّ صَلُّوا عَلَيَّ فَإِنَّهُ مَنْ صَلَّى عَلَيَّ صَلاَةً صَلَّى اللهُ عَلَيْهِ بِهَا عَشْرًا، ثُمَّ سَلُوا اللهَ لِي الْوَسِيْلَةَ فَإِنَّهَا مَنْزِلَةٌ فِي الْجَنَّةِ لاَ تَنْبَغِي إِلاَّ لِعَبْدٍ مِنْ عِبَادِ اللهِ وَأَرْجُوْ أَنْ أَكُوْنَ أَنَا هُوَ فَمَنْ سَأَلَ اللهَ لِي الْوَسِيْلَةَ حَلَّتْ لَهُ الشَّفَاعَةُ». رَوَاهُ مُسْلِمٌ.

దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) తెలియజేశారు: ముఅజ్జిన్ (అజాన్ ఇచ్చేవాని) ప్రకటన విన్నప్పుడు, అతను అనే పలుకులే మీరూ పలకండి. ఆ తర్వాత నాపై దరూద్ పఠించండి. నాపై ఒకసారి దరూద్ పఠించేవారిని దేవుడు పదిసార్లు కరుణిస్తాడు. ఆ తర్వాత నాకు 'వసీలా' లభించాలని దేవుణ్ణి ప్రార్థించండి. వసీలా అనేది స్వర్గంలో ఒక (ఉన్నత స్థానం). స్వర్గవాసులందరిలో అది కేవలం ఒకే ఒక్కరికి లభిస్తుంది. ఆ ఒక్కణ్ణి నేనేనని నా అభిప్రాయం. కనుక నాకు వసీలా లభించాలని ప్రార్థించే వ్యక్తికి నా సిఫారసు తప్పకుండా లభిస్తుంది. (ముస్లిం)[2]

## 27వ అంశం:

నిత్యం, ప్రతి చోటా దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠిస్తూ ఉండాలని విశ్వాసులకు ఆజ్ఞ అయింది.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «لاَ تَتَّخِذُوْا قَبْرِي عِيْدًا وَلاَ تَجْعَلُوْا بُيُوْتَكُمْ قُبُوْرًا وَحَيْثُمَا كُنْتُمْ فَصَلُّوا عَلَيَّ فَإِنَّ صَلاَتَكُمْ تَبْلُغُنِي». رَوَاهُ أَحْمَدُ

(صحيح)

1) ముస్నదె షాఫయీ-581 వ హదీసు

2) నమాజ్ ప్రకరణం.

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నా సమాధిని తిరునాళ్ళగా చేయకండి. మీ ఇండ్లను శ్మశానాలుగా మార్చుకోకండి. మీరెక్కడున్నా సరే నాపై దరూద్ పంపుతూ ఉండండి. మీ దరూద్ నాకు చేరవేయబడుతుంది. (అహ్మద్-సహీహ్)[1]

عَنْ أَبِي بَكْرٍ الصِّدِّيقِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَكْثِرُوا الصَّلَاةَ عَلَيَّ فَإِنَّ اللهَ وَكَّلَ بِي مَلَكًا عِنْدَ قَبْرِي فَإِذَا صَلَّى عَلَيَّ رَجُلٌ مِنْ أُمَّتِي قَالَ لِي ذٰلِكَ الْمَلَكُ: يَا مُحَمَّدُ إِنَّ فُلَانَ ابْنَ فُلَانٍ صَلَّى عَلَيْكَ السَّاعَةَ». رَوَاهُ الدَّيْلَمِيُّ (حسن)

హజ్రత్ అబూబక్ర్ సిద్ధీఖ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నాపై అత్యధికంగా దరూద్ పంపండి. దేవుడు నా సమాధి దగ్గర ఓ దూతను నియమిస్తాడు. నా అనుచరుడెవడయినా నాపై దరూద్ పంపితే, ఆ దైవదూత నాతో, "ముహమ్మద్ (సల్లం)! ఫలానా అతను ఫలానా సమయంలో మీపై దరూద్ పంపాడు' అని చెబుతాడు. (దైలమీ -హసన్)[2]

عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ لِلّٰهِ مَلَائِكَةً سَيَّاحِينَ فِي الْأَرْضِ يُبَلِّغُونِي مِنْ أُمَّتِي السَّلَامَ». رَوَاهُ النَّسَائِيُّ (صحيح)

హజ్రత్ ఇబ్నె మస్వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: నా అనుచరులు నాకు చెప్పే సలాములను నాకు చేరవేయటానికి దేవుడు కొంతమంది దూతల్ని నియమించాడు. వారు భూమిమీద తిరుగుతూ ఉంటారు. (నసాయి-సహీహ్)[3]

## 28వ అంశం:

*జుమానాడు దైవప్రవక్త (సల్లం) పై అత్యధికంగా దరూద్ పఠించాలి.*

عَنْ أَبِي مَسْعُودٍ الْأَنْصَارِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «أَكْثِرُوا الصَّلَاةَ عَلَيَّ فِي يَوْمِ الْجُمُعَةِ فَإِنَّهُ لَيْسَ يُصَلِّي عَلَيَّ أَحَدٌ يَوْمَ الْجُمُعَةِ إِلَّا عُرِضَتْ عَلَيَّ صَلَاتُهُ». رَوَاهُ الْحَاكِمُ وَالْبَيْهَقِي (صحيح)

---

1) అల్‌బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలోని 20వ పుట.
1) అల్ బానీగారి సిల్‌సిలతుల్ అహాదీసుస్సహీహా నాల్గో సంపుటి 1530వ హదీసు.
2) అల్ బానీగారి సహీహ్ సుననె నసాయి 1215వ హదీసు.

teluguislam.net



హజ్రత్ అబూ మస్‌వూద్ అన్సారీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జుమానాడు నాపై అత్యధికంగా దరూద్ పంపండి. ఎందుకంటే జుమానాడు ఎవరయినా నాపై దరూద్ పఠిస్తే అది తప్పకుండా నాకు సమర్పించబడుతుంది. (హాకిమ్, బైహఖీ-సహీహ్)[1]

عَنْ أَوْسِ بْنِ أَوْسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ ﷺ: «إِنَّ مِنْ أَفْضَلِ أَيَّامِكُمْ يَوْمَ الْجُمُعَةِ فِيْهِ خُلِقَ آدَمُ، وَفِيْهِ قُبِضَ، وَفِيْهِ النَّفْخَةُ، وَفِيْهِ الصَّعْقَةُ، فَأَكْثِرُوْا عَلَيَّ مِنَ الصَّلَاةِ فِيْهِ فَإِنَّ صَلَاتَكُمْ مَعْرُوْضَةٌ عَلَيَّ. قَالَ قَالُوْا: يَا رَسُوْلَ اللهِ ﷺ وَكَيْفَ تُعْرَضُ صَلَاتُنَا عَلَيْكَ وَقَدْ أَرَمْتَ؟ يَقُوْلُوْنَ بَلِيْتَ فَقَالَ: إِنَّ اللهَ عَزَّوَجَلَّ حَرَّمَ عَلَى الْأَرْضِ أَجْسَادَ الْأَنْبِيَاءِ» رَوَاهُ ابو داود (صحيح)

హజ్రత్ ఔస్ బిన్ ఔస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: మీ రోజుల్లో జుమారోజు ఎంతో ఘనమైనది. ఆ రోజునే ఆదం పుట్టించబడ్డారు. ఆ రోజునే మరణించారు. ఆ రోజునే శంఖం పూరించబడుతుంది. ఆ రోజునే మృతుల్ని తిరిగి లేపే ఆజ్ఞ అవుతుంది. కనుక ఆ రోజు మీరు నాపై అత్యధికంగా దరూద్ పంపండి. మీ దరూద్ నాకు చేరవేయబడుతుంది.

అది విని అనుచరులు, "దైవప్రవక్తా! మేము పంపే దరూద్ తమకు ఎలా చేరవేయబడుతుంది. అప్పటికి మీ ఎముకలు (సయితం) కృశించిపోయి ఉంటాయి కదా! (లేక) మీ దేహం మట్టిలో కలిసిపోయి ఉంటుంది కదా!" అని సందేహపడగా, "దేవుడు దైవప్రవక్తల శరీరాల్ని మట్టికొరకు నిషేధం చేశాడు" అని చెప్పారాయన (సల్లం).

(అబూదావూద్-సహీహ్)[2]

## 29వ అంశం:

*దుఆలో ముందుగా దైవస్తోత్రం చేయాలి. ఆ తర్వాత దైవప్రవక్తపై దరూధ్ పంపాలి.*

عَنْ فُضَالَةَ بْنِ عُبَيْدٍ قَالَ: بَيْنَ رَسُوْلُ اللهِ ﷺ قَاعِدٌ إِذْ دَخَلَ رَجُلٌ فَصَلَّى فَقَالَ: اللَّهُمَّ اغْفِرْ لِيْ وَارْحَمْنِيْ. فَقَالَ رَسُوْلُ اللهِ ﷺ: «عَجِلْتَ أَيُّهَا الْمُصَلِّيْ، إِذَا صَلَّيْتَ فَقَعَدْتَ فَاحْمَدِ اللهَ بِمَا هُوَ أَهْلُهُ وَصَلِّ عَلَيَّ ثُمَّ ادْعُهُ، قَالَ: ثُمَّ صَلَّى رَجُلٌ آخَرُ بَعْدَ ذٰلِكَ فَحَمِدَ اللهَ وَصَلَّى عَلَى النَّبِيِّ ﷺ. فَقَالَ النَّبِيُّ ﷺ: أَيُّهَا الْمُصَلِّيْ اُدْعُ تُجَبْ». رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح).

---

1) అల్‌బానీ గారి సహీహ్ జామె సగీర్ మొదటి సంపుటి 1219వ హదీసు.

2) అల్‌బానీగారి సహీహ్ సునన్ అబూదావూద్ మొదటి సంపుటి 925

హజ్రత్ ఫజాలా బిన్ ఉబైద్ (రజి) కథనం: ఒకరోజు దైవప్రవక్త (సల్లం) (మస్జిదులో) కూర్చొని ఉండగా ఒక వ్యక్తి లోనికి ప్రవేశించాడు..నమాజ్ చేసిన తర్వాత అతను "ఓ దేవా! నన్ను క్షమించు. నా మీద దయజూపు" అని ప్రార్థించటం మొదలుపెట్టాడు. అది చూసి దైవప్రవక్త (సల్లం) అతన్ని ఉద్దేశ్యించి, "ఓయీ నమాజ్ చేసిన వ్యక్తీ! నువ్వు ప్రార్థించటంలో తొందరపడ్డావు. నమాజ్ చేసుకున్న తర్వాత దుఆ కోసం కూర్చున్నప్పుడు ముందుగా తగిన విధంగా దైవాన్ని స్తుతించు. తర్వాత నాపై దరూద్ పఠించు. ఆ తర్వాత నీ కోసం దుఆ చేసుకో" అని ఉపదేశించారు.

మరో వ్యక్తి నమాజ్ చేసుకున్న తర్వాత "ముందుగా దైవాన్ని స్తుతించాడు. దైవప్రవక్త (సల్లం) పై దరూద్ పఠించాడు. అది చూసి దైవప్రవక్త (సల్లం) "ఓయీ నమాజ్ చేసిన వ్యక్తీ! ప్రార్థించు, నీ ప్రార్థన తప్పకుండా స్వీకరించబడుతుంది" అని అన్నారు. (తిర్మిజీ-సహీహ్)*

## 30వ అంశం:

పాపాల మన్నింపు కోసం దరూద్ పఠించటం మసూన్.

## 31 వ అంశం:

కష్టసమయాల్లో, విచారఘడియల్లో దరూద్ పఠించటం మసూన్.

عَنْ أُبَيِّ بْنِ كَعْبٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ يَا رَسُوْلَ اللهِ ﷺ إِنِّي أُكْثِرُ الصَّلَاةَ عَلَيْكَ فَكَمْ أَجْعَلُ لَكَ مِنْ صَلَاتِي؟ قَالَ: مَاشِئْتَ. قُلْتُ: الرُّبُعَ. قَالَ: مَا شِئْتَ فَإِنْ زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ. قُلْتُ: فَالنِّصْفَ. قَالَ: مَا شِئْتَ فَإِنْ زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ. قُلْتُ: فَالثُّلُثَيْنِ. قَالَ: مَا شِئْتَ فَإِنْ زِدْتَ فَهُوَ خَيْرٌ لَكَ. قُلْتُ: أَجْعَلُ لَكَ صَلَاتِي كُلَّهَا. قَالَ: إِذًا تُكْفَى هَمَّكَ وَيُغْفَرُ لَكَ ذَنْبُكَ. رَوَاهُ التِّرْمِذِيُّ (حسن)

హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం: నేనొకసారి దైవప్రవక్త (సల్లం)తో మాట్లాడుతూ, "దైవప్రవక్తా! నేను అత్యధికంగా మీపై దరూద్ పంపుతూ ఉంటాను. అసలు నా ప్రార్థనలో ఎంత సేపు మీపై దరూద్ పఠించాలి?" అని అడిగాను. అందుకాయన, "నీకిష్టమయినంతసేపు" అని అన్నారు. "నా ప్రార్థనలో నాల్గోవంతు మీ దరూద్ కోసం కేటాయిస్తే సరిపోతుందా?" అని అడిగాను. "సరిపోతుంది. కాని

---

* అల్బానీ గారి సహీహ్ సునన్ తిర్మిజీ మూడో సంపుటి 2665వ హదీసు.

teluguislam.net



అంతకన్నా ఎక్కువసేపు దరూద్ పఠిస్తే అది నీకే మంచిది" అని అన్నారాయన. నేను "సగం ప్రార్థన (దుఆ) దరూద్ కోసం కేటాయిస్తాను" అని అన్నాను. దానికాయన "సరే, నీ యిష్టం. కానీ అంతకన్నా ఎక్కువసేపు దరూద్ పఠిస్తే అది నీకే మంచిది" అన్నారు. నేను మళ్లీ "అయితే మూడింట రెండు వంతుల ప్రార్థన దానికోసమే కేటాయించమంటారా?" అని అడిగాను. ఆయన "నీ యిష్టం. ఇంకా ఎక్కువ సమయం దరూద్ పఠిస్తే అది నీకే మంచిది" అని అన్నారు. చివరికి నేను, "మరయితే నా ప్రార్థన అంతా దరూద్ కోసమే ప్రత్యేకించుకుంటున్నాను" అని అన్నాను. అప్పుడాయన "ఈ పద్ధతి నీ దుఃఖవిచారాలన్నిటినీ దూరం చేస్తుంది. నీ పాపాల మన్నింపుకు దోహదపడుతుంది" అని చెప్పారు. (తిర్మిజీ-హసన్)[1]

## 32వ అంశం:

దైవప్రవక్త (సల్లం)గారి శుభనామం విన్నప్పుడుగాని, చదివినప్పుడుగాని, వ్రాసినప్పుడుగాని దరూద్ పఠించటం మస్నూన్.

عَنْ عَلِيٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسول الله ﷺ: «الْبَخِيلُ الَّذِي مَنْ ذُكِرْتُ عِنْدَهُ فَلَمْ يُصَلِّ عَلَيَّ». رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

హజ్రత్ అలీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: "తన దగ్గర నా ప్రస్తావన వచ్చినప్పటికీ నాపై దరూద్ పఠించనివాడు పరమ పిసినిగొట్టు." (తిర్మిజీ-సహీహ్)[2]

## 33వ అంశం:

మస్జిద్‌లోకి ప్రవేశించేటప్పుడు, మస్జిద్ నుండి వెడలినప్పుడు దైవప్రవక్త (సల్లం)పై సలాం పంపటం మస్నూన్.

عَنْ فَاطِمَةَ رَضِيَ اللهُ عَنْهَا بِنْتِ رَسُوْلِ اللهِ ﷺ قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ ﷺ إِذَا دَخَلَ الْمَسْجِدَ يَقُوْلُ: «بِسْمِ اللهِ وَالسَّلَامُ عَلَى رَسُوْلِ اللهِ، اللَّهُمَّ اغْفِرْ لِي ذُنُوْبِي، وَافْتَحْ لِي أَبْوَابَ رَحْمَتِكَ، وَإِذَا خَرَجَ قَالَ: بِسْمِ اللهِ وَالسَّلَامُ عَلَى رَسُوْلِ اللهِ، اللَّهُمَّ اغْفِرْ لِي ذُنُوْبِي وَافْتَحْ لِي أَبْوَابَ فَضْلِكَ» رَوَاهُ ابْنُ مَاجَة (صحيح)

---

1) అల్‌బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ రెండోసంపుటి 1999వ హదీసు.
2) అల్‌బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ మూడో సంపుటి 2811వ హదీసు.

దైవప్రవక్త (సల్లం) కుమార్తె హజ్రత్ ఫాతిమా (రజి. అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) మస్జిద్‌లోకి ప్రవేశించేటప్పుడు ఇలా పలికేవారు.

"బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి అల్లాహుమ్మగ్‌ఫిర్లీ
జునూబీ. వఫ్‌తహ్‌లీ అబ్‌వాబ రహ్మతిక".

(అల్లాహ్ పేరుతో మస్జిద్‌లోకి ప్రవేశిస్తున్నాను. దైవప్రవక్తపై శాంతి కురియు గాక! అల్లాహ్! నా పాపాలను మన్నించు. నా కోసం నీ కారుణ్య ద్వారాలను తెరిచి ఉంచు.) తిరిగి మస్జిద్ నుండి వెడలినప్పుడు ఈ విధంగా ప్రార్థించేవారు.

"బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి, అల్లాహుమ్మగ్‌ఫిర్లీ
జునూబీ వఫ్‌తహ్‌లీ అబ్‌వాబ ఫజ్లిక".

(అల్లాహ్ పేరుతో వెడలుతున్నాను. దైవప్రవక్తకు శాంతి కల్గుగాక! దేవా! నా పాపాలను మన్నించు. నీ కటాక్ష ద్వారాలను నా కోసం తెరిచి ఉంచు.)

(ఇబ్నెమాజా-సహీహ్)[1]

## 34వ అంశం:

ప్రతి సమావేశంలోనూ దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పఠించటం మసూన్.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَا جَلَسَ قَوْمٌ مَجْلِسًا لَمْ يَذْكُرُوا اللهَ فِيهِ، وَلَمْ يُصَلُّوا عَلَى نَبِيِّهِمْ إِلاَّ كَانَ عَلَيْهِمْ تِرَةً فَإِنْ شَاءَ عَذَّبَهُمْ وَإِنْ شَاءَ غَفَرَ لَهُمْ». رَوَاهُ التِّرْمِذِيُّ (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కొంతమంది ఏదయినా ఒక చోట సమావేశమై ఆ సమావేశంలో దేవుణ్ణి జ్ఞాపకం చేసుకోకపోతే, తమ ప్రవక్తపై దరూద్ పంపకపోతే ఆ సమావేశం వారిపాలిట తలవంపుగా పరిణమిస్తుంది. దేవుడు వారిని శిక్షించనూవచ్చు లేదా మన్నించనూ వచ్చు.

(తిర్మిజీ-సహీహ్)[2]

## 35వ అంశం:

ప్రతిరోజూ ఉదయం సాయంత్రం దరూద్ పఠించటం మసూన్.

عَنْ أَبِي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ صَلَّى عَلَيَّ حِينَ يُصْبِحُ عَشْرًا وَحِينَ يُمْسِي عَشْرًا أَدْرَكَتْهُ شَفَاعَتِي يَوْمَ الْقِيَامَةِ». رَوَاهُ الطَّبَرَانِيُّ (حسن)

---

1) అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 625వ హదీసు.

2) అల్‌బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ మూడో సంపుటి 2691వ హదీసు.

teluguislam.net



హజ్రత్ అబూదర్దా(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా నాపై ఉదయం వేళ పదిసార్లు, తిరిగి సాయంత్రం పూట పదిసార్లు దరూద్ పఠిస్తే ప్రళయదినాన వారికి నా సిఫారసు లభిస్తుంది.

(తబ్రానీ-హసన్)[1]

## 36వ అంశం:

అజాన్ కంటే ముందు దరూద్ పఠించటం నిరాధారమైన విషయం.

## 37వ అంశం:

ఏ ఫర్జ్ తర్వాత అయినా బిగ్గరగా సామూహికంగా దరూద్ పఠించాలన్న దానికి ప్రవక్త విధానం ద్వారా రుజువు లభించదు.

## 38వ అంశం:

జుమా నమాజ్ తర్వాత నిలబడి సామూహికంగా బిగ్గరగా దరూద్ పఠించాలన్న దానికి ప్రవక్త విధానం ద్వారా రుజువు లభించదు.

## 39వ అంశం:

నమాజ్ ముగిసిన తర్వాత దైవప్రవక్త (సల్లం)కు సలాం పంపటం మస్నూన్

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ إِذَا سَلَّمَ النَّبِيُّ ﷺ مِنَ الصَّلَاةِ قَالَ ثَلَاثَ مَرَّاتٍ: «سُبْحَانَ رَبِّكَ رَبِّ الْعِزَّةِ عَمَّا يَصِفُونَ، وَسَلَامٌ عَلَى الْمُرْسَلِينَ، وَالْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ» . رَوَاهُ أَبُو يَعْلَى (حسن)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం; దైవ ప్రవక్త (సల్లం) సలాం చేసి నమాజ్ ముగించిన తర్వాత మూడుసార్లు ఈ విధంగా ప్రార్థించేవారు:
"సుబ్హాన రబ్బిక రబ్బిల్ ఇజ్జతి అమ్మా యసిఫూన్ వ సలాముస్ అలల్ ముర్సలీన్ వల్హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్".

నీ ప్రభువు పరిశుద్ధుడు, గొప్ప గౌరవోన్నతులు కలవాడు, వారు కల్పిస్తున్న అన్ని విషయాలకూ అతీతుడు. దైవప్రవక్తలపై శాంతి వర్షించుగాక! సకలలోక ప్రభువే సకల స్తోత్రాలకూ అర్హుడు. (అబూయాలా - జయీఫ్)[2]

---

1) అల్బానీగారి సహీహ జామె ఉస్-సగీర్ 6233వ హదీసు

2. ఈ హదీసు ఆధారాల రీత్యా బలహీనమైనది. వివరాలకోసం జయీఫ్ జామె ఉస్-సగీర్ 4419, అజ్జయీఫా 4201 లు చూడండి.

الْأَحَادِيثُ الضَّعِيفَةُ وَالْمَوْضُوعَةُ

# బలహీనమైన, కాల్పనికమైన హదీసులు

① عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ صَلَّى عَلَيَّ يَوْمَ الْجُمُعَةِ ثَمَانِينَ مَرَّةً غَفَرَ اللهُ لَهُ ذُنُوبَ ثَمَانِينَ عَامًا، فَقِيلَ لَهُ: كَيْفَ الصَّلَاةُ عَلَيْكَ يَا رَسُولَ اللهِ؟ قَالَ: تَقُولُ: اللَّهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَنَبِيِّكَ وَرَسُولِكَ النَّبِيِّ الْأُمِّيِّ وَتَعْقِدُ وَاحِدًا». رَوَاهُ الْخَطِيبُ.

1) హజ్రత్ అనస్(రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: జుమారోజు నాపై ఎనభై సార్లు దరూద్ పంపే వారి ఎనభై సంవత్సరాల పాపాలను దేవుడు మన్నిస్తాడు.

ఎవరో, "దైవప్రవక్తా! మీపై ఏమని దరూద్ పంపాలి?" అని అడగగా, అందుకాయన ఈ విధంగా పఠించమని చెప్పారు:

"అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ నబియ్యిక వరసూలికన్నబియ్యిల్ ఉమ్మియ్యి"

ఆ తర్వాత అయన "దీన్ని ఒక సారి దరూద్ పంపినట్లుగా భావించండి" అని చెప్పారు. (ఖతీబ్).

## గమనిక:

పై హదీసు కల్పితమైనది. వివరాల కోసం అల్‌బానీగారి సిల్‌సిలతుల్ అహాదీసు జయీఫా వల్ మౌజూఅ గ్రంథం మొదటి సంపుటిలోని 215వ హదీసు చూడండి.

② عَنْ يُونُسَ مَوْلَى بَنِي هَاشِمٍ قَالَ: قُلْتُ لِعَبْدِاللهِ بْنِ عُمَرَ أَوِ ابْنِ عُمَرَ كَيْفَ الصَّلَاةُ عَلَى النَّبِيِّ ﷺ؟ قَالَ: "اللَّهُمَّ اجْعَلْ صَلَوَاتِكَ وَبَرَكَاتِكَ وَرَحْمَتَكَ عَلَى سَيِّدِ الْمُرْسَلِينَ وَإِمَامِ الْمُتَّقِينَ وَخَاتَمِ النَّبِيِّينَ مُحَمَّدٍ عَبْدِكَ وَرَسُولِكَ وَإِمَامِ الْخَيْرِ وَقَائِدِ الْخَيْرِ اللَّهُمَّ ابْعَثْهُ يَوْمَ الْقِيَامَةِ مَقَامًا مَحْمُودًا يَغْبِطُهُ الْأَوَّلُونَ وَالْآخِرُونَ وَصَلِّ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ". رَوَاهُ إِسْمَاعِيلُ الْقَاضِي فِي فَضْلِ الصَّلَاةِ عَلَى النَّبِيِّ ﷺ

teluguislam.net



2) హాషిమ్ తెగవారిచేత స్వేచ్ఛనొసగబడిన బానిస యూనుస్ (రజి) కథనం: నేను అబ్దుల్లాహ్ బిన్ ఉమర్‌గారినో లేక ఇబ్నె ఉమర్ గారినో అడిగాను, "దైవప్రవక్త (సల్లం)పై దరూద్ ఎలా పంపాలి?" అని. దానికాయన ఈ విధంగా పఠించమని ఉపదేశించారు. "అల్లాహుమ్మజ్ అల్ సలవాతిక వ బరకాతిక వరహ్మతిక అలా సయ్యిదిల్ ముస్లిమీన వ ఇమామిల్ ముత్తఖీన వ ఖాతిమిన్నబియ్యీన ముహమ్మదిన్ అబ్దిక వ రసూలిక వ ఇమామిల్ ఖైరి వ ఖాయిదిల్ ఖైరి అల్లాహుమ్మబ్ అస్హు యౌమల్ ఖియామతి మఖామం మహ్‌మూదన్ యగ్‌బితహుల్ అవ్వలూన వ ఆఖిరూన వ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ".

(దేవా! ముస్లింల నాయకుడు, దైవభీతిపరులకు ఇమాము, అంతిమ దైవప్రవక్త, నీ దాసుడు, నీ సందేశహరుడు, మంచికి మారుపేరు, సాఫల్య దిశానిర్దేశి అయిన ముహమ్మద్‌పై నీ కరుణాకటాక్షాలను, శుభాలను అవతరింపజేయి. దేవా! ప్రళయ దినాన ఆయనకు మఖామె మహ్‌మూద్‌ను ప్రసాదించు. ఇంకా నీవు ఇబ్రాహీమ్‌ను, ఆయన పరివారాన్ని కరుణించినట్లుగానే ముహమ్మద్‌ను, ఆయన పరివారాన్ని కూడా కరుణించు. (ఖాజీ దీనిని ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలో పేర్కొన్నారు.)

## గమనిక:

ఆధారాల రీత్యా ఈ హదీసు బలహీనమైనది. వివరాలకోసం అల్‌బానీగారి ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి గ్రంథంలోని 61వ హదీసు చూడండి.

(٣) «مَنْ صَلَّى عَلَيَّ مَرَّةً لَمْ يَبْقَ مِنْ ذُنُوبِهِ ذَرَّةٌ»

3) ఎవరయినా నా మీద ఒకసారి దరూద్ పంపితే అతని పాపాలన్నీ ఒక్కటీ మిగలకుండా క్షమించబడతాయి.

## గమనిక:

ఈ హదీసు కాల్పనికమైనది. వివరాలకోసం 'కష్ఫుల్ ఖిఫా' రెండోసంపుటి 2516 వ హదీసు చూడండి.

(٤) «مَنْ حَجَّ حَجَّةَ الإِسْلَامِ وَزَارَ قَبْرِي وَغَزَا غَزْوَةً وَصَلَّى عَلَيَّ فِي الْمَقْدِسِ لَمْ يَسْأَلْهُ اللهُ فِيمَا افْتَرَضَ عَلَيْهِ».

4) ఎవరయినా ఇస్లాం స్వీకరించిన స్థితిలో హజ్‌యాత్ర చేసి, నా సమాధిని సందర్శించి, జిహాద్ చేసి, బైతుల్ మఖ్దిస్‌లో ఉండి నాపై దరూద్ పంపితే, దేవుడు అతన్ని విధుల గురించి అడుగడు.

## గమనిక:

పై హదీసు కల్పితమైనది. వివరాలకోసం "సిల్ సిలతుల్ అహాదీసుజ్జయీఫా వల్ మౌజూఆ" గ్రంథం మొదటి సంపుటి 204వ హదీసు చూడండి.

(٥) الصَّلَاةُ عَلَى النَّبِيِّ ﷺ أَفْضَلُ مِنْ عِتْقِ الرِّقَابِ. رَوَاهُ التَّيْمِيُّ.

5) దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపటం బానిసని విముక్తం చేయటం కన్నా శ్రేష్ఠమైనది. (తైమీ)

## గమనిక:

ఈ హదీసు కల్పితమైనది. వివరాలకోసం "అల్‌మఖాసిదుల్ హసనా" గ్రంథం 630వ హదీసు చూడండి.

(٦) عَنْ سَهْلِ بْنِ سَعْدٍ عَنْ أَبِيْهِ عَنْ جَدِّهِ أَنَّ رَسُوْلَ اللهِ ﷺ قَالَ: «لَا وُضُوْءَ لِمَنْ لَمْ يُصَلِّ عَلَى النَّبِيِّ ﷺ». رَوَاهُ الطَّبْرَانِيُّ.

6) హజ్రత్ సహ్లా బిన్ సాద్ (రజి) తన తండ్రి నుండి ఆయన తన తాతగారి నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దైవప్రవక్త (సల్లం)పై దరూద్ పంపకుండా వుజూ చేస్తే ఆ వుజూ నెరవేరదు. (తబ్రానీ)

## గమనిక:

ఈ హదీసు బలహీనమైనది. వివరాల కోసం అల్‌బానీగారి 'జయీఫ్ జామే సగీర్' గ్రంథం ఆరవ సంపుటి 6331 వ హదీసు చూడండి.

(٧) «كُلُّ الأَعْمَالِ فِيْهَا الْمَقْبُوْلُ وَالْمَرْدُوْدُ إِلاَّ الصَّلَاةَ عَلَيَّ فَإِنَّهَا مَقْبُوْلَةٌ غَيْرُ مَرْدُوْدَةٍ».

7) ఆచరణలన్నిటిలో కొన్ని దైవసన్నిధిలో స్వీకరించబడతాయి. మరికొన్ని స్వీకరించబడవు.కాని నాకోసం పఠించబడిన దరూద్ ఎల్లప్పుడూ స్వీకరించబడుతుంది. అది ఎన్నడూ తిరస్కరించబడదు.

teluguislam.net



## గమనిక:

ఈ హదీసు బలహీనమైనది. వివరాలకోసం "అల్ ఫవాయిదుల్ మజ్మూఆ ఫిల్ అహాదీసిల్ మౌజూఆ "గ్రంథంలోని 1031వ హదీసు చూడండి.

(٨) عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ إِذَا سَلَّمَ النَّبِيُّ ﷺ مِنَ الصَّلَاةِ قَالَ ثَلَاثَ مَرَّاتٍ: «سُبْحَانَ رَبِّكَ رَبِّ الْعِزَّةِ عَمَّا يَصِفُونَ، وَسَلَامٌ عَلَى الْمُرْسَلِينَ، وَالْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ». رَوَاهُ أَبُو يَعْلَى[1] (حسن)

8) హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం: దైవ ప్రవక్త (సల్లం) సలాం చేసి నమాజ్ ముగించిన తర్వాత మూడుసార్లు ఈ విధంగా ప్రార్థించేవారు:

"సుబ్హాన రబ్బిక రబ్బిల్ ఇజ్జతి అమ్మా యసిఫూన్ వ సలామున్ అలల్ ముర్సలీన్ వల్హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్".

నీ ప్రభువు పరిశుద్ధుడు, గొప్ప గౌరవోన్నతులు కలవాడు, వారు కల్పిస్తున్న అన్ని విషయాలకూ అతీతుడు. దైవప్రవక్తలపై శాంతి వర్షించుగాక! సకలలోక ప్రభువే సకల స్తోత్రాలకూ అర్హుడు. (అబూయాలా -హసన్)

## గమనిక:

ఈ హదీసు ఆధారాల రీత్యా బలహీనమైనది. వివరాలకోసం జయీఫ్ జామే సగీర్ 4419, అజ్జయిఫా 4201లు చూడండి.

# ఇదే మా సందేశం

وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తన అనుచర వర్గానికి దేని గురించి ఆదేశించారో, దేనిని స్వయంగా ఆచరించి చూపించారో, మరి దేన్ని అనుమతించారో దాన్ని యథావిధిగా ఆచరించాలి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "దైవప్రవక్త మీకు ఇచ్చిన దానిని పుచ్చుకోండి. ఇంకా ఆయన మిమ్మల్ని వారించిన దానికి దూరంగా ఉండండి."

*(దివ్యఖుర్‌ఆన్-59:7)*

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُقَدِّمُوا۟ بَيْنَ يَدَىِ ٱللَّهِ وَرَسُولِهِۦ

దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) తన జీవిత కాలంలో చేయని దానిని మీరు మీ ఇష్టానుసారం చేసి కొత్తపుంతలు తొక్కకండి. అలా చేస్తే మీరు దైవప్రవక్త (సఅసం) విధానాన్ని నిర్లక్ష్యం చేసిన వారవుతారు. దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా హెచ్చరించాడు: "విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను మించిపోయే యత్నం చేయకండి." *(దివ్యఖుర్‌ఆన్-49:1)*

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ وَلَا تُبْطِلُوٓا۟ أَعْمَٰلَكُمْ

మహనీయ ముహమ్మద్ (సఅసం) గారి విధానమే ఆదర్శనీయం, అనుసరణీయం. దాన్ని కాదని ఇతరత్రా విధానాలను అనుసరించి, ఇతరుల అభిప్రాయాలను ప్రమాణంగా తీసుకుని మీ సదాచరణలను పాడుచేసుకోకండి. ఈ విషయాన్నే పరమ ప్రభువు తన గ్రంథంలో ఇలా పేర్కొన్నాడు. "ఓ విశ్వసించిన వారలారా! అల్లాహ్‌కు, మరియు ఆయన ప్రవక్త (స)కు విధేయత చూపండి. ఇంకా మీ ఆచరణలను వృథా చేసుకోకండి." *(దివ్యఖుర్‌ఆన్-47:33)*

మా సందేశంతో ఏకీభవించే వారంతా మాతో సహకరించాలని కోరుతున్నాము.

హదీసు పబ్లికేషన్స్
హైదరాబాద్, ఏ.పి.